సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శనివారం 9 డిసెంబర్ 2023 : పేజీలు 11

# పులివెందులలో అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

**-ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని**

**-నాణ్యతలో రాజీ పడవద్దు అని.. సంబంధిత అధికారులకు సూచించిన కలెక్టర్**



**పులివెందుల మేజర్ న్యూస్:**కడప జిల్లా పులివెందుల పట్టణంలో జరుగుతున్న టువంటి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నాణ్యతలో ఎటువంటి రాజీ పడకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా సంబంధిత అధికారులకు కలెక్టర్ విజయ రామరాజు సూచించారు. ఈసందర్భంగా కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ పులివెందులలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సాధిం చాలని, డిసెంబర్ నెలలో ముఖ్యమంత్రి పర్యటించే అవకాశాలు

మిగతా 2లో

# కార్పోరేట్‌కు ధీటుగా రాయచోటి వందపడకల ఆసుపత్రి

**-21న వందపడకల ఆసుపత్రి ప్రారంభానికి చర్యలు**

**- ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**కార్పోరేట్ కు ధీటుగా రాయచోటి వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దుదామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం జరిగిన రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడి హెూదాలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బేపారి మహమ్మద్ ఖాన్, ఫమీదా లతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారన్నారు.ఇక్కడి పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అంటే రోగులకు ధైర్యం, నమ్మకం భరోసా కలిగేలా సేవలు అందేలా చూడాలన్నారు. లీవ్, డిప్యుటేషన్లతో ఖాళీ వైద్యుల పోస్టులను త్వరిత గతిన భర్తీ చేసుకోవాలన్నారు.వంద పడకల ఆసుపత్రి ప్రారంభానికి ముందే ఇప్పటి నుంచే వసతులను పెంచాలన్నారు. మూడు ఆపరేషన్ల థియేటర్లను అందుబాటులోకి త్వరగా తీసుకు రావాలన్నారు.ఏసీలు, లిఫ్ట్‌ల ఏర్పాటుపై చర్చించారు ఆక్సిజన్

మిగతా 2లో

# మినీ గురుకులంలో... అసలేమి జరుగుతోంది..?




కొత్త మంగంపేట దగ్గర ఉన్న మినీ గురుకులం

**-మీడియాకు సైతం లోపలికి అనుమతి నిరాకరణ**

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం కొత్త మంగంపేట దగ్గర ఉన్న మినీ గురుకులంలో ఏం జరుగుతుందో అందు పట్టడం లేదు మీడియాను సైతం లోపలికి రానివ్వకుండా గేటుకు తాళంవేసి ఉండడంచూస్తే ఏదో జరుగుతోంది అని పలువురు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకెళ్తే రైల్వే కోడూరు మండలం కొత్త మంగంపేట దగ్గర ఉన్న మినీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలులేవని లేవని కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులు సమాచారం అందించడంతో దీనిపై వాస్తవాలను ఏంటో తెలుసుకుందామని శుక్రవారం నేటి దినపత్రిక సూర్యవిలేకరుల బృందం మినీ గురుకుల పాఠశాల దగ్గరికి వెళ్ళగా బయట గేటుకు తాళం వేసి వాచ్మెన్ అక్కడే ఉన్నది. వాచ్మెన్ ని తాళం తీయమని అడగగా తమ అధికారులు అనుమతిలేనిదే తాళం తీయ నని ఆమె తెలిపింది. ఇంతలో మినీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బయట ఎక్కడికో వెళ్లి అప్పుడే అక్కడికి చేరుకొని ఎవరు మీరు అని అడిగింది. తాము మీడియా నేటి దినపత్రిక సూర్య విలేకరుల బృందం అని లోపలకి అనుమతించాలని ప్రిన్సిపాల్ సునీతని విలేకరుల బృందంఅడగగా అందుకు ఆమె అనుమతి నిరాకరిం చింది. గేటుకు ఎందుకు తాళం వేశారని ఆమెను ప్రశ్నించగా విద్యార్థులు బయటికి వెళ్లిపోతారని వారి రక్షణ కోసం గేటుకు తాళం వేశామని పొంతనలేని సమాధానం (తెలిపింది. వాచ్మెన్ అక్కడే ఉండగా విద్యార్థులు బయ టికి ఎలా వెళ్తారు అని ఆమెను అడగగా ఏమీ సమాధానం తెలుపకుం డా లోపలికి వెళ్లిపోయింది.ఆ తరువాత వాచ్మెన్ ద్వారా విలేకరుల బృందాన్ని వీడియో ద్వారా చిత్రీకరించింది ఎందుకు వీడియో తీస్తు న్నారు విలేకరుల బృందం ప్రశ్నించగా తమ ప్రిన్సిపాల్ తీయమ న్నారని అందుకు తీస్తున్నానని వాచ్మెన్ తెలిపింది. మీడియా బృందా నికి అనుమతి లేదని ఉండే జీవోను చూపించమని అడగగా ఎప్పుడో గతంలో ఏదో దినపత్రికలోవచ్చిన క్లిప్పింగ్ చూపిం చింది. జీవో చూపించలేదు. తమ కార్యాలయం నుంచి బయటకు రాకుండా తమకు అనుమతి ఇవ్వకుండా సుమారు గంటసేపు తమని బయట నిలబెట్టింది. కానీ తనకు నచ్చినవారిని లోపలికి అనుమతిం చడం మీడియా బృందాన్ని మాత్రం అనుమతించక పోవడం అనుమతిం చకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది.ఒక మీడియా ప్రతినిధి బృందం విద్యార్థులు సౌకర్యాలు తీసుకోవడానికి వెళ్తే అనుమతించకుండా కనీసం సరైన సమాధానం

మిగతా 2లో

# బాల్య వివాహం వద్దు.. చదువే ముద్దు

**-అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లి చేయాలని అధికారుల సూచన**

**-జిల్లాలో "బాల్య వివాహ నిషేధ చట్టం - 2006" పటిష్టంగా అమలు**

**-జిల్లాలో ఈ ఏడాది 133 నిలిపివేత...**

**-బాల్యవివాహాలు ప్రోత్సహించే ఎవరినీ ఉపేక్షించేది లేదు : జిల్లా కలెక్టర్**



వి.విజయ్ రామరాజు, కలెక్టర్



శ్రీలక్ష్మి, ప్రాజెక్టు డైరెక్టర్, ఐసిడిఎస్, వైఎస్ఆర్ జిల్లా

**కడప, మేజర్‌న్యూస్:**ఆడపిల్లను బాధ్యత, బరువుగా భావిస్తున్న తల్లిదండ్రులు.. పేదరి కం, నిరక్షరాస్యత కారణంగా పాఠశాల చదువుకూడా పూర్తికాకుండానే అమ్మాయి లకు పెళ్లి చేసేస్తున్నారు. వారికి ఇష్టం లేకపోయినా తల్లిదండ్రులు, బంధువులు ఒత్తిడి చేసి బలవంతంగా పెళ్లి పీటల మీద కూర్చోబెకుతున్నారు. పెళ్లి, సంసారం, జీవితమంటే ఏమిటో పూర్తిగా తెలియని వయసులోనే బంధాల బాధ్యతల్లో బంధీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ముందుగా తల్లిదండ్రులకు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులను చైతన్య పరుస్తూ.. బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది.పరిస్థితులు ఎలాంటివి అయినా బాల్య వివాహాలతో అనర్థాలు తప్పవని వీటిని నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను అమల్లోకి తెచ్చాయి. అయినప్పటికీ తరచూ ఎక్కడో ఒక చోట బాల్యవివాహాలు వెలుగు చూస్తు న్నాయి. దీంతో ప్రభుత్వ యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొంది. అందులో భాగంగానే రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా అన్నిరకాల సామాజిక వర్గాల ప్రజల కు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలకు వివరిస్తూ.. అమ్మాయికి 18 ఏళ్ళు, అబ్బాయికి 21 ఏళ్ళు నిండాకే వివాహం చేయాలని బాల్యవివాహ చట్టంలోని అంశా లను, నిబంధ నలను తెలుపుతూ తల్లిదండ్రు లకు, పిల్లలకు అవగాహన పెంపొందించడం జరుగుతోంది. జిల్లా చట్ట నిబంధనలను అతిక్ర మించే వారిపై చట్టపరమైన చర్యల ను కూడా తీసుకోవడంలో జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహ రిస్తోంది. రెండేళ్ల జైలు.. పాక్సో చట్టంలో కేసు నమోదు అయితే 20 సంవత్సరాల జైలు శిక్ష బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమ తించేదిలేదని చట్టాలు చెబుతున్నాయి. వీటిని నియంత్రించేందుకు కఠినమైన నిబంధనలు అమలులోకి వచ్చాయి. పద్దెనిమిదేళ్లు నిండని బాలిక, లేదంటే 21 ఏళ్లు నిండక ముందే యువకుడు పెళ్లి చేసుకున్నట్లయితే ఇవి వివాహాల కిందకు వస్తాయి. ఇలాంటి బాల్య వివాహాలు బాల్య వివాహ నిషేధ చట్టం 2012 ప్రకారం నేరం. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన చట్టాన్ని అతిక్రమించి బాల్య వివాహాలు చేసుకుంటే బా ధ్యులైన వారు 2 ఏళ్లు జైలు శిక్ష, లేదా రూ. లక్ష జరిమానా, ప్రత్యేక సందర్భా రెండు శిక్షలను ఒకేసారి విధించే అవకాశం ఉంది.పేదరికం, అవిద్య, బాల్య వివాహాల నిర్మూ లన చట్టంపై అవగాహన లేమి, నష్టాలు, సమస్యలపై చైతన్యం లేకపోవడం, ఆడపిల్లలు ఎక్కువగా ఉండి భారం దించుకోవాలని

మిగతా 4లో

సూర్య
www.suryaa.com

శనివారం
9 డిసెంబర్ 2023

## ముఖ్యమంత్రి జిల్లా మైనార్టీ మంత్రి నియోజక వర్గంలోనే అత్యధికంగా ఆస్తులు అన్యాక్రాంతం



**కడప, మేజర్ న్యూస్:** .మైనారిటీ రైట్స్ ఫోరం .రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి. ఆధ్వర్యంలో "కడప జిల్లా వర్క్ బోర్డు జిల్లా ఇన్స్పెక్టర్ వసీం అక్రమ్ ని కలిసి కడప జిల్లాలో మరియు కడప నగరంలో వక్ఫ్ బోర్డ్ ఆస్తులను పరిరక్షించాలని అన్నియాక్రాంతం కాకుండా కాపాడాలని, సూచిక బోర్డులు ప్రహరీని నిర్మించాలని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా భూములను ఆస్తులను కాపాడాలని కోరడమైనది. ఈమధ్య కాలంలో కడప నగరంలో రవి థియేటర్ గ్రూప్స్ వద్ద ఉన్న వాక్ఫ్‌బోర్డు సూచిక బోర్డు తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అలాగే అన్యాక్రాంతం కాకుండా కబ్జాదారుల నుండి కాపాడాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి. ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా జాకీర్ హుస్సేన్ ఎస్‌డిపిఐ జిల్లా అధ్యక్షులు షేక్ చాంద్ భాషా, అన్వర్ జహీర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతేనని మరోసారి కేంద్రం స్పష్టికరణ



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతేనని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన బిజెపి నాయకులు. తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మేకల ఆంజనేయులు మాట్లాడుతూ అమరావతి మాస్టర్ ప్లాన్కి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆమోదముద్ర వేసిందని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఇకనైనా మూడు రాజధానులు అనే మాట మానుకొని అమరావతిని అభివృద్ధి చేయాలని హితవు పలికారు. రాజధాని లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని రాబోయే రెండు మాసాల్లో ఎన్నికల నగారా మోగుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రజలు తెలివైన వారని రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని ఇంటికి సాగనంపడం ఖాయమని జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి పెద్దులయ్య, షేక్ షరీఫ్, భాస్కర సుధాకర్,కళ్యాణ్, ఇమాం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

## జోరుగా ఇంటింటికి జనసేన - టిడిపి కార్యక్రమం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఇంటింటికి జనసేన – తెలుగుదేశం ఉమ్మడి ప్రచార కార్యక్రమం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనే యులు ఆధ్వర్యంలో జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా శు క్రవారం కురవంక సచివాలయం వీధి, వాటర్ ట్యాంక్ వీధి,భువనే శ్వరి నగర్ సర్కిల్,ఆంజనేయస్వామి గుడివీధి ప్రాంతాలు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన జనరల్ సెక్రెటరీ దారం అనిత, తెలుగుదేశం నాయకులు మాజీ సర్పంచ్ పసుపులేటి మోహన్,పసుపులేటి వినోద్ కుమార్ మరియు తులసి శ్రీనివాసులు,తుపాకుల ధరణి కుమార్,తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు రెడ్డప్ప,కిషోర్ కుమార్,కిరణ్,మంజు,చంద్రశేఖర్,వెంకటేష్,వీర మహిళలు అంజనమ్మ,రెడ్డమ్మ,పద్మావత మ్మ,చందన,వందన మరియు పెద్దఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ రామంజనేయులు మాట్లాడుతూ రాక్షస పాలన పోయినప్పుడే ప్రజలకు సుపరిపాలన అందించవచ్చునన్నారు.వైకాపాపాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వైకాపా ప్రభుత్వం ఇప్పటికే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని,వచ్చే శాసనసభ ఎన్నికల్లో జనసేన టిడిపి కూటమి అఖండ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఇంటింటికి జనసేన – టిడిపి కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ఆయన వెల్లడించారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటిపారుదల సంస్థ కడప : విభాగము.**

**షార్ట్ టెండర్ ప్రకటన.**

టెండర్ నోటిస్:– నెంబర్ 10/ఈఈ/ఆర్ఇసి/కెడిపి 2023–24.తేదీ 8.12.2023. వైయస్సార్ కడప జిల్లా నందు 111.60 లక్షల అంచనా విలువగల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరైన 12 పనుల కొరకు సీల్ చేసిన టెండర్లు కోరబడుతున్నవి.టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేదీ:– 12.12.2023. టెండర్ స్వీకరణకు చివరి తేదీ.16.12.2023 మధ్యాహ్నం 3 గంటల వరకు. మిగతా వివరములకు. కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/. కార్యనిర్వాక ఇంజనీర్, కడప డివిజన్. కడప

## పులివెందులలో అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్



**(మొదటి పేజీ తరువాయి)** ఉన్నందున ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభోత్స వానికి సిద్ధమవుతున్నటువంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, అధికారులకు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, కో ఆప్షన్ చంద్రమౌళి, వైకాపా నాయకులు కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి వందపడకల ఆసుపత్రి

**(మొదటి పేజీ తరువాయి)**ప్లాంట్ వాడకంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఏయే విభాగాలకు ఎన్నెన్ని ఆక్సిజన్ బెడ్లు అవసరమో ఆయన ఆసుపత్రి పర్యవేక్షకుడు డా టిడేవిడ్ సుకుమార్‌తోనూ, వైద్యాధికారులతో ఆరా తీశారు.ఆక్సిజన్ ను నిల్వఉంచే ఏర్పాట్లపై చర్చించారు.సమిష్టి కృషి సహకారంతో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించాలన్నారు.వైద్య పరీక్షల నిర్వహణపై ఆయన ఆరాతీశారు.నూతన భవనాలలో సోమవారం నుంచే వైద్య సేవలు ప్రారంభం కావాలన్నారు.విభాగాల కేటాయింపు, వైద్య పరికరాలు ఏర్పాటు చర్యలను ఇప్పటి నుంచే ప్రారంభించాలన్నారు. త్రాగునీటి సరఫరా చర్యలును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోజూ సుమారు 750 మందికి పైగా ఓపికి రోగులు వస్తున్నారని,వారికి నాణ్యమైన, సంతృప్తికరమైన వైద్య సేవలు అందింసీగాలని వైద్యాధికారులకు సూచించారు. అల్ట్రా సౌండ్ పరీక్షలలో మహిళలకోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు . మెడికల్స్, సర్జికల్ విభాగాల నిర్వహణకు ఏడాదికి రూ 80 లక్షల మేర వ్యయం అవుతాయని అధికారులు తెలిపారు.ట్రామా కేర్, కార్డియాలజీ సేవల ఏర్పాటుకు కృషి చేద్దామన్నారు. ఆసుపత్రి పరిశుభ్రత,పారిశుధ్యం మెరుగణకు మరింత చర్యలు చేపట్టాలన్నారు. ఆర్చి, రహదారుల నిర్మాణాలపై ఆయన ఆరా తీశారు.ఈ నెల 17 నుంచి 21 వ తేదీలోగా వందపడకల ఆసుపత్రి భవన నిర్మాణాల ను ప్రారంభించేందుకు సిద్ధమవుదామన్నారు. డయాల్ సిస్ కేంద్రం మరింత అభివృద్ధి డయాల్ సిస్ కేంద్రం మరింత అభివృద్ధికి కృషి చేస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ప్రస్తుతం ఉన్న డయాల్ సిస్ కేంద్ర భవనాన్ని కూడా నూతన భవనాలలోని అన్ని వసతులుతో కూడిన భవనంలోకి మార్చాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా బండారు కిరణ్ కుమార్, డా రెడ్డి మహేశ్వర రాజు, డా రెడ్డి భాస్కర్ రెడ్డి, డా లక్ష్మీ ప్రసాద్, డా కోటేశ్వరి,డా ఖదీర్,ఏ పి ఎం ఎస్ ఐ డి సి డిఈ రాజగోపాల్ రెడ్డి,కౌన్సిలర్లు ఆసీఫ్ అలీఖాన్, కొలిమి ఛాన్ బాష, షబ్బీర్, ఫయాజ్ అహమ్మద్,రియాజ్, గౌస్ ఖాన్, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, అన్నా సలీం,కొత్తపల్లె ఇంతియాజ్. తదితరులు పాల్గొన్నారు.

## మినీ గురుకులంలో అసలేమి జరుగుతోంది?

**(మొదటి పేజీ తరువాయి)**సరైన చెప్పకుండా ఆమె వెళ్లిపోవడం, ఎప్పుడు గేటుకి తాళం వేసి ఉండడం పలు అనుమానాలకు తావిస్తోందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ఉద్దేశంతో వెళ్లిన మీడియా బంధాన్ని లోపలికి రానీయకుండా గేటుకు తాళం వేసి కార్యాలయం బయటికి రాకుండా ఉండడం ఎంతవరకు సమంజసమని మీడియా బృందానికే ఇలా చేస్తే ఇక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అక్కడ చదువుకునేది అందరూ పేద విద్యార్థులే మరి వారి తల్లిదండ్రులు కూడా తమ విద్యార్థుల భవిష్యత్ పట్లతీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వ అధికారు లు మినీ గురుకుల పాఠశాలను పరిశీలించి ఇలా ఎందుకు జరుగుతుందో విచారించి మీడియాకు ఎందుకు అనుమతి నిరాకరించారో తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## శ్రీ రెడ్డెమ్మ తల్లికి రేపు గాజులతో అలంకరణ



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం, చెర్లోపల్లి గ్రామంలో వేంచేసిన శ్రీ రెడ్డమ్మ అమ్మవారికి రేపు కార్తీక మాసం త్రయోదశి అనగా ఆదివారం గాజులతో అలంకారం చేయబడును. సంతాన లక్ష్మిస్వరూపమైన గాజుల అలంకంణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్న వారికి సౌభాగ్యం, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పురాణ ప్రశస్తి. భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులగుదురని ఈవో మంజుల తెలియజేశారు.

**CHANGE OF NAME**

I, VUDAVAGANDLA SREENIVASULA REDDY, S/of Late. VUDAVAGANDLA SURYAANARAYANA REDDY, R/o D No. 4-37, KUPPAGUTTAPALLI (V), PEDDAIUTUR (P) VEMULA (M)- 516390, YSR Kadapa Dist, A.P. State,India, do hereby declare that I am serving in Indian Army ( Service Number: JC- 704028K, Rank: SUB (N Asst.)), in form of 1 D Card and Booklet and Family Particulars in the said is my Name has wrongly mentioned as V.SHREENIVSULA REDDY instead of VUDAVAGANDLA SREENIVASULA REDDY (Correct Name) as per Aadhar No.4411 0106 0828, vide affidavit No 87AA 658421, on 8/12/23 at Pulivendula, YSR Kadapa Dist, AP.

**CHANGE OF NAME**

I, VUDAVAGANDLA JAYAMMA, W/of Late. VUDAVAGANDLA SURYA NARAYANA REDDY, R/at DNo. 4-37, KUPPAGUTTAPALLI (V), PEDDAJUTUR (P), VEMULA (M) -516390, YSR Kadapa Dist, A.P. State, India, do hereby declare that My Son serving in Indian Army (Service Number: JC-704028K, Rank: SUB (N Asst.)), in form of 1 D Card and Booklet and Family Particulars No. 2 in thesaid is my Name has wrongly mentioned as JAYANNA and my DoB 11/06/1956 instead of VUDAVAGANDLA JAYAMMA and my DoB 01/06/1953 (Correct Perticulars) as per my Aadhar No.4319 3353 9832, vide affidavit No. 87AA 658422, on 8/12/23 at Pulivendula YSR Kadapa Dist, AP.

**CHANGE OF NAME**

I, VUDAVAGANDLA SREELAKSHMI DEVI, W/of VUDAVAGANDLA SREENIVASULA REDDY, R/at D.No. 4-37, KUPPAGUTTAPALLI (V), PEDDAJUTUR (P) VEMULA (M) -516390, YSR Kadapa Dist, A.P. State, India, do hereby declare that my Husband serving in Indian Army (Service Number: IC-704028K, Rank: SUB (N Asst.)), in form of ID Card and Booklet and Family Particulars No. 3 in the said is my Name has wrongly mentioned as V SHREE LAKSHMI DEVI and my DoB 13/01/1984 instead ofVUDAVAGANDLA SREELAKSHMI DEVI and DoB 15/05/1984(Correct Perticulars) as per my Aadhar No 2925 0063 6541, vide affidavit No 87AA 658423 on 8/12/23 at Pulivendula, YSR Kadapa Dist, AP.

**CHANGE OF NAME**

I, VUDAVAGANDLA VAMSI KRISHNA REDDY, S/of VUDAVAGANDLA SREENIVASULA REDDY, R/at DNo. 4-37, KUPPAGUTTAPALLI (V), PEDDAJUTUR (P), VEMULA (M) -516390, YSR Kadapa Dist, A.P. State, India, do hereby declare that My Father serving in Indian Army (Service Number: IC-704028K, Rank: SUB (N Asst.)), in form of ID Card and Booklet and Family Particulars No. 5 in the said is my Name has wrongly mentioned as V VAMSI KRISHNA REDDY Instead of VUDAVAGANDLA VAMSI KRISHNA REDDY(Correct Name) as per Aadhar No.8151 7727 3980, vide affidavit No.87AA 858424, on 8/12/23 at Pulivendula, YSR Kadapa Dist, AP.

సూర్య
www.suryaa.com



## నాటు సారా స్వాధీనం నిందితుడు అరెస్ట్



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని కోటకొండ ఎగువ సుగాలి తాండలో ఓ వ్యక్తి అక్రమంగా నాటుసారా తరలిస్తూ పోలీసుల కు చిక్కి కటకటాల పాలైన సంఘటన వెలుగు చూసింది. ఎగువ సుగాలి తండా పంచాయితీకి చెందిన మూడే శ్రీను నాయక్ శుక్రవారం తొమ్మిది లీటర్ల నాటసార అమ్మకానికి తరలిస్తుండగా తంబళ్లపల్లె పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్సై లోకేష్ రెడ్డి విలేకరులకు తెలిపారు. మండలంలో ఎక్కడైనా నాటుసారా తయారీ తోబాటు అమ్మకాలు జరిగిన, కర్ణాటక అక్రమ మద్యం అమ్మిన అసాంఘిక కార్యక్రమాలు పాల్పడిన కఠినంగా వ్యవహరిస్తానని ఎస్సై లోకేష్ రెడ్డి హెచ్చరించారు.

## రేపు వీరభద్ర స్వామి కళ్యాణం



**అట్లూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొండూరు గ్రామంలో వెలిసిన వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం ఆదివారం 10వ తేదీన వైభవంగా నిర్వహిస్తున్నామని కొండూరు ఆలయ కమిటీ సభ్యులు మరియు కడప నగరం కొత్తమద్ది కుటుంబ సభ్యులు తెలిపారు కార్తీక మాసం సందర్భంగా 6వ కళ్యాణ మహోత్సవంలో వీరభద్ర స్వామి భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని అన్నారు వీరభద్ర స్వామి ఆలయం సుమారు 500 సంవత్సరాల క్రితం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వయాన వీరభద్ర స్వామిని ప్రతిష్టించారని జిల్లాలోని అత్యంత పురాతనమైన వీరభద్ర స్వామి ఆలయం అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సంప్రోక్షణ,గణపతి పూజ,వార్షికోత్సవం పంచామృతాభిషేకం,అలంకరణ ,అవహిత, దేవత హోమాలు, మూలమంత్ర హోమం జరుగుతాయన్నారు అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులకు కడప నగర మేయర్ సురేష్ బాబు బంధువులు కీర్తిశేషులు కొత్తమద్ది సుబ్బయ్య గారి ధర్మపత్ని కీర్తిశేషులు కొత్త మద్ది లక్ష్మీదేవి జ్ఞాపకార్థం వారి కుమారులైన సత్యనారాయణ, కృష్ణమూర్తి, నాగరాజు ,వీర కుమార్ ,శివరాం ప్రసాద్, కుటుంబ సభ్యులు కలిసి కళ్యాణం మరియు అన్నదానం నిర్వహిస్తున్నట్లు పవన్ కుమార్ పేర్కొన్నారు

## ప్రజా వ్యతిరేకత భూ చట్టం యాక్టు27 ను రద్దు చేయాలి




**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** ప్రజావ్యతిరేకత భూ చట్టం యాక్ట్ 27 ను రద్దు చేయాలని కడప జిల్లా న్యాయవాదుల సంఘం శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయం లో కడప కోర్టు ప్రాంగణం నుండి వైవి స్ట్రీట్ వరకు కడప జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ మరియు న్యాయవాదులు కొత్తగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని తమ నిరసన తెలియజేస్తూ ర్యాలీ చేయడం జరిగినది. ఈ ర్యాలీలో జమ్మలమడుగు బార్ అసోసియేషన్ నుండి ప్రెసిడెంట్ దేవగుడి నారాయణ రెడ్డి మరియు భూతమాపురం వెంకట సుబ్బారావు నాగార్జున రెడ్డి, సురేందర్ రెడ్డి న్యాయవాదులు పాల్గొనడం జరిగింది

## నియోజకవర్గంలో మరొక కొత్తగా మలుపు



**కాశినాయన, మేజర్ న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో రెడ్డి, ఎస్సీ మాల కులానికి చెందిన కొత్త వ్యక్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా తెరపైకి రావడం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయంశమైంది. కాశినాయన మండలం పిట్టిగుంట గ్రామానికి చెందిన బిజీవేముల శివారెడ్డి భార్య నేతి కొప్పుల శ్రీలత కుటుంబం ఉద్యోగరీత్యా తిరుపతిలో ఉంటున్నారు. ఆమె కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు కావటం, ఆర్థికంగా బలంగా ఉండటం, ఆమె బంధు వర్గం కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల,బి.కోడూరు,అట్లురు,గోపవరం,బద్వేలు మండలంలోని ప్రతి ఊరిలో బంధువులు ఉండడం, వారికి రాజకీయ నేపథ్యం ఉండడంతో వారిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో ఆమె రాజకీయాల్లోకి వస్తున్నట్లు తెలిపారు. కుల ప్రాతిపదికన రాజకీయాలు నడుస్తున్న నేటి రాజకీయాలలో భర్త రెడ్డి కులస్తుడు, ఆమె ఎస్సీ మాల కులానికి చెందిన వ్యక్తి కావడం, నియోజకవర్గ వ్యాప్తంగా భార్యాభర్తల కులాల నుంచి బలమైన బంధువర్గం ఉండడం, రెడ్డి మాల కులస్తుల ఓట్లు నియోజకవర్గంలో 90 వేలు ఉండడంతో గెలుపు అవకాశాలు పుష్కలంగా ఉంటాయని భావిస్తున్నారు. అయితే ఏ పార్టీ నుంచి పోటీ చేసేది ఇంకా నిర్ణయించుకోలేదని, రెండు ప్రధాన కులాలలో బలమైన ఓటు బ్యాంకు కలిగిన నాకు వైసిపి,టిడిపి పార్టీలలో ఎవరు టికెట్ ఇచ్చినా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.

# ఎమ్మెల్యే రాచమల్లు తప్పుడు వ్యాఖ్యలు మానుకోవాలి

### - టిడిపి ఇంచార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే రాచమల్లు తప్పుడు వ్యాఖ్యలు చేయటం మానుకోవాలని టిడిపి ఇంచార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తాను గతంలో ఎమ్మెల్యే రాచమల్లు చెప్పిన విధంగా అభివృద్ధి చేయకపోవడం, అదేవిధంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు ప్రహరీ నిర్మాణం ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తే దానికి సమాధానం ఇవ్వలేని ఎమ్మెల్యే రాచమల్లు తన కుటుంబ ఆస్తి 150 కోట్లని, ఆ మొత్తం చెల్లించి టిడిపి నాయకులు తన ఆస్తిని వారి పేర రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సబ్ రిజిస్టార్ కార్యాలయం వద్దకు ఎమ్మెల్యే చేరడం విడ్డూరంగా వుందన్నారు. గత ఎన్నికల సమయంలో తన ఆస్తి 1 కోటి 60 లక్షలుగా అఫిడవిట్ లో పేర్కొన్న ఎమ్మెల్యే రాచమల్లు, ఆ తరువాత వారి ప్రభుత్వం వచ్చిన సమయంలో 2 సంవత్సరములు కరోనాతో వృదా అయ్యాయని స్వయంగా చెప్పారని, మిగిలిన రెండున్నర సంవత్సరములలో ఈ 150 కోట్లు ఎలా సంపాదించారో, ఆ మొత్తానికి ఇన్ కం టాక్స్ చెల్లించారా అనేది ప్రజలకు తెలపాలని కోరారు. తనను వైసీపీ నాయకురాళ్ళు కోనేటి సునంద, జింకా విజయలక్ష్మి విమర్శించారని, తమ బిసి నాయకుడు నందం సుబ్బయ్య మరణించినపుడు జింకా విజయలక్ష్మి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. 2024 లో టిడిపి అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే అక్రమార్జన పై విచారణ చేయిస్తానని తెలిపారు. తనకు 2024లో ప్రొద్దుటూరు ప్రజలు గెలిపిస్తే ప్రొద్దుటూరు ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని వివరించారు.

## నేడు మైదుకూరులో లోక్ అదాలత్

### - తహసిల్దార్ రమాకుమారి, -ఎంపీడీవో జగదీశ్వర రెడ్డి




**దువ్వూరు, మేజర్ న్యూస్:** మైదుకూరు కోర్టు కార్యాలయంలో శనివారం లోక్ అదాలత్ జడ్జి ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్ రమాకుమారి పేర్కొన్నారు. శుక్రవారం దువ్వూరు మండల తహసిల్దార్ కార్యాలయాల ఆవరణలో లోక్ అదాలత్ ఆధ్వర్యంలో చిన్నచిన్న కేసులను పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించబడునని పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు. ఈ లోక్ అదాలత్ మైదుకూరు కోర్టు ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ డాక్టర్ వసంతకుమార్, డిప్యూటీ తహసిల్దార్ అలీ ఖాన్, విఆర్ఓ ఇరగంరెడ్డి రమణారెడ్డి, వైకాపా నాయకులు ఇరగంరెడ్డి పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి చేయాలి

### -ఇంచార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి



**రాజుపాళెం మేజర్ న్యూస్:** అనుకున్న దానికన్నా ప్రజలకు జగనన్న ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున మేలు జరిగిందని ఇంచార్జి ఎంపీపీ నారాయణరెడ్డి అన్నారు శుక్రవారం రాజుపాళెం మండలం వెలవలి గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా వైసిపి జెండా ఆవిష్కరించి సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును ప్రారంభించారు. అనంతరం జరిగిన గ్రామసభలో నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల నమ్మకానికి జగనన్న నిదర్శనం అన్నారు. వారి సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతూ మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు. ఇలాంటి యువనేతను మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే ఏపీ సస్యశ్యామలం అవుతుందన్నారు పేద ప్రజల జీవితాల్లో ఆనందం కనిపిస్తుంది అన్నారు వైసీపీ మండల కన్వీనర్ రాజారాం రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో వెలవలి గ్రామ సచివాలయం పరిధిలో 34 కోట్ల సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నను మళ్లీ అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించి, ప్రొద్దుటూరు నియోజకవర్గం లో వైసీపీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ సుబ్బరత్నమ్మ, ఈవో పి ఆర్ డి షాకీర్ అలీ ఖాన్, గ్రామ సర్పంచ్ మహమ్మద్ బాషా సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు గౌతమ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటరెడ్డి శివశంకర్ రెడ్డి, జ్ఞానానందం జయరామకృష్ణయ్య పెద్ద ఎత్తున ఆ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలు తనిఖీ చేసిన సర్పంచ్..



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు స్థానిక ఆదర్శ పాఠశాలను శుక్రవారం స్థానిక సర్పంచ్ రహమత్ బి పాఠశాల పరిసరాలు ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తీపించి విద్యార్థుల కొరకు నిర్మించిన మరుగుదొడ్లులను శుభ్రం చేయడానికి కెమికల్ మరియు బ్లీచింగ్ పౌడర్ అందజేసి అనంతరం పాఠశాల ఆవరణంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని, దాని వలన ఎటువంటి దోమలు గాని, ప్రమాదకర కీటకాలుగాని రావని, శుభ్రంగా ఉంచుకోని ఎడల పిల్లలకు సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని, పాఠశాల ఆవరణంలో మురికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, పంచాయతీ సెక్రటరీ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాటలు కాదు... చేతల ప్రభుత్వం

### -కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో మీచోంగ్ తుపాన్ ప్రభావం వల్ల విపిఆర్ కండ్రిగ లో పడి పోయిన విషయం తెలిసిందే.బొప్పాయి, అరటి ,మామిడి, పంటల రైతులతో సచివాలయంలో రైతులు కౌలు రైతులతో సమావేశం నిర్వహించిన, అనంతరం పంట దెబ్బతిన్న వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తుఫాన్ నిలిచిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి త్వరగా పంట నష్టం పై స్పష్టమైన నివేదికలు తెప్పించుకొని, కొంతమంది బాధితులకు నష్ట పరిహారం కూడా అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సినియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ హేమనవర్మ,మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు,జడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, ఎక్స్ సాప్ డైరెక్టర్ ప్రతాప్ రాజు, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ ప్రసాద్ రెడ్డి,సుదర్శన్ రాజు, కంపరాజు నాగేంద్ర రాజు, అనంత రాజుపేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున, రైతులు, సచివాలయం సిబ్బంది, అగ్రికల్చర్, ఆర్టికల్చర్ సిబ్బంది, వాలంటీర్లు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి గెలుపు రాష్ట్ర అభివృద్ధికి మలుపు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** టిడిపి గెలుపు రాష్ట్ర అభివృద్ధికి మలుపు అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 29వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 36వవార్డు సూపర్ బజార్ రోడ్డు గీతాశ్రమం విధీ ప్రాంతాలలో తెలుగుదేశంపార్టీ ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల యొక్క ముందస్తు మానిపెస్టోను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు వార్డుమాజీ కౌన్సిలర్ సోమా చెన్నకృష్ణమ్మ , బాలయ్య, సోమా తిరుమలనాథ్, చంద్ర, రానాగాని కృష్ణ, యాలకంటి నరసింహులు, అవ్వారు రమణ, గుర్రం గణేష్, మాజీ ఎంపిపి లక్ష్మీపేట గురివిరెడ్డి, నంద్యాల భార్గవరెడ్డి, మాజీ సర్పంచ్ అర్కటవేముల కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, పాములేటి నరసింహులు, బోనం గురివిరెడ్డి మార్తల గురివిరెడ్డి శెట్టిపల్లె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:** వేంపల్లె సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఈ శివ దినేష్ తెలిపారు. శనివారం ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు గాజులపేట, బస్టాండు ఏరియా, పాతపేట, మెయిన్ బజార్, అమ్మవారిశాలవీధి, ఎమ్ఆర్ఓ కార్యాలయం, చైతన్య స్కూల్ ఏరియా, రాజీవ్ నగర్ కాలనీతో పాటు స్థానిక అడ్డరోడ్డు నుంచి పులివెందుల రోడ్డులోని ఫైర్ స్టేషన్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళ శక్తి ఆధ్వర్యంలో ఆటోలు పంపిణీ



**కలికిరి మేజర్ న్యూస్ :** మహిళ శక్తి (వెలుగు) ఆధ్వర్యంలో కలికిరి మండలంలోని ఇద్దరు డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం ద్వారా ఆటోలు పంపిణీ చేసినట్లు ఏరియా కోఆర్డినేటర్ రూతూ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జాయింట్ కలెక్టర్ పర్హాన్ అహ్మద్, ఆర్డిఓ మురళి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు కలికిరి ఇందిరమ్మ కాలనీకి చెందిన కె కవిత, మరియు ఎస్టీ కాలనీకి చెందిన ఎస్ లక్ష్మీదేవికి ఆటోలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురుషులకు సమానంగా మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలనే సదుద్దేశంతో మహిళలకు కూడా ఆటోలు ఇచ్చి ఆర్థిక భరోసా తో పాటు, ఆర్థిక స్వావలంబన కోసం ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, నాయకులు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన...

**పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలపై పెద్దతిప్ప సముద్రం మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర పెద్దతిప్ప సముద్రం మండలంలోకి శుక్రవారం ప్రవేశించింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిరిధర రెడ్డి, ఎంపీపీ మహమ్మద్, జడ్పీటీసీ ఉంగరాల శివన్న, స్థానిక సర్పంచ్ భాగ్యమ్మ, బిజెపి రాష్ట్ర కోపరేటివ్ కన్వీనర్ బి. గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ కార్యం శంకర, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల రమేష్, జిల్లా కార్యదర్శి మల్లం శివన్న, సంకల్ప యాత్ర కోఆర్డినేటర్ మనోహర్ గౌడ్, రంగారెడ్డి, వైసిపి నాయకులు విశ్వనాథ రెడ్డి, శివారెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

### - ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి





**కలికిరి మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువులతో పాటు నచ్చిన క్రీడల్లో రాణించడం ద్వారా తగిన గుర్తింపు, మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి శుక్రవారం కలికిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు 26వ రీజనల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ (ఐపిఎస్‌జిఎం -2023)ను ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని 12 పాలిటెక్నిక్ కళాశాలల నుంచి (ప్రభుత్వ మరియు ప్రైవేట్) 330 మంది విద్యార్థులు (అబ్బాయిలు) ఈఐ.పి.ఎస్.జి.ఎం 2023 కి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులనే కాకుండా క్రీడల్లో కూడా తమ ప్రతిభను వెలికి తీయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఈకార్యక్రమాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడలలో తన ప్రతిభను వెలికి తీసి మంచి గుర్తింపు తెచ్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమ ప్రారంబోత్సవంలో ఎ. నిర్మల్ కుమార్, ప్రియ, ఆర్ యు డి, ఎస్ వి ఆర్ రీజినల్ , తిరుపతి, కలికిరి ఎంపీపీ నూర్జహాన్, జడ్పిటిసి కాకర్లపద్మజ లోకవర్ధన్, డా. యస్. శ్రీనివాసులు, ప్రిన్సిపల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, డా. యం. శివరామ క్రిష్ణ, ఈసిఈ విభాగాధిపతి, బి.శాంబశివ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన అధినేత నిర్ణయం మేరకు పనిచేస్తా

### -రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు



**సిద్దవటం మేజర్ న్యూస్:** జనసేన అధినేత నిర్ణయం మేరకు పనిచేస్తానని రాజంపేట నియోజకవర్గం జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి జనసేన పార్టీ కార్యాయలంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితుడినై, ఉద్యోగానికి రాజీనామ చేసి జనసేన పార్టీలో చేరానన్నారు. జనసేన పార్టీ బడుగు, బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం పాటు పడుతోందన్నారు. జనసేన అధినేత అభీష్టం మేరకు మిత్రపక్షమైన టీడీపీతో కలిసి పనిచేస్తామన్నారు. తనకు రాజంపేట టికెట్ ఇస్తే రాజంపేటలో జనసేన జెండాను ఎగుర వేస్తానన్నారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు శివరామ రాజు, జనసైనికులు మల్లికార్జున, వంశీ, రవి, ప్రతాప్, నవీన్, సురేష్, మరికొందరు పాల్గొన్నారు.

## మదనపల్లిలో తల్లి బిడ్డ అదృశ్యం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లిలో తల్లి బిడ్డ అదృశ్యం కలకలం రేపుతోంది. తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండ లంలోని బసినికొండ ఒడ్డిపల్లికి చెందిన భరత్ భార్య శశికళ(26), తన బిడ్డతో కలసి బజారుకు వెళ్ళింది. మూడు రోజులు అవుతున్న ఇంటికి రాలేదని కుటుంబీకులు తెలిసిన చోటల్లా వెతికి పలు చోట్ల గాలించారు. అయినప్పటికీ ఆమె ఆచూకీ తెలియకపోవడంతో చేసేది లేక మదనపల్లి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్ఐ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆచూకి తెలిసిన వాళ్లు : 9160565096కు తెలపమన్నారు.

## బాల్య వివాహం వద్దు.. చదువే ముద్దు



**(మొదటి పేజీ తరువాయి)** భావించడం కారణాలుగా నిలుస్తున్నాయి. వీటిలో ప్రేమ వివాహాలపై మోజుతో బాల, బాలికలు చెడు దారి పట్టకుండా తల్లిదండ్రులు ముందుగానే వివాహం చేయాలని నిర్ణయించుకోవడం. తదితరాలు 50 శాతం బాల్య వివాహాలకు కారణమని అధికారులు నిర్ధారణకు రావడం గమనార్హం.బాల్య వివాహాల విషయంలో తల్లిదండ్రులు, బంధుమిత్రులు బాధ్యులు ఎవరైనా ఉపేక్షించేది లేదు. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు, బాల్య వివాహాలకు పూనుకున్న వారు, సహకరించిన వారిపై కేసు నమోదు తప్పదు. అన్ని మతాల పూజారులు తదితరులు సరైన ధ్రువపత్రాలు పరిశీలించిన తరువాతే వివాహాలు జరిపించాలి.జనవరి 2023 నుండి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాజెక్టుల పరిధిలో.. 133 బాల్యవివాహాలను అడ్డుకోవసం జరిగింది. అందులో బద్వేల్ - 6, చాపాడు -6, సీకె దిన్నె -13, జమ్మలమడుగు - 13, కడప - 40, కమలాపురం -5, ముద్దనూరు -10, మైదుకూరు -11, పోరుమామిళ్ల -2, ప్రొద్దుటూరు రూరల్ -10, పులివెందుల - 9, వేంపల్లె - 7 వివాహాలను అడ్డుకోవడం జరిగింది. చక్రయపేట, తొండూరు మండలాల్లో 2 ఎలోప్మెంట్ ద్వారా బాల్య వివాహాలు జరగగా.. అందుకు సంబంధించి కేసులు పెట్టడం జరిగింది.

**- వి.విజయ్ రామరాజు, జిల్లా కలెక్టర్, వైఎస్ఆర్ జిల్లా.**



**ప్రజలను చైతన్య పరుస్తున్నాం...**

బాల్య వివాహాలను ఎలాంటి పరిస్థితుల్లోనూ అనుమతించకుండా.. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్య, అవగాహన కార్యక్రమాలను చేపట్టి బాల్య వివాహాల సంప్రదాయానికి తెర దించుదాం. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు అందరూ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాం. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. బాల్యవివాహాలు జరుగుతున్నాయని ముందస్తు సమాచారం సేకరించడం, అమ్మాయి, అబ్బాయి తలుపు పెద్దలకు కౌన్సెలింగ్ నిర్వహించడం తదితర ప్రధాన అంశాలతోపాటు, యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించడంతోనే బాల్య వివాహాలను నిలిపివేయడం సులభతరం అవుతోంది. 18 ఏళ్ళు నిండిన తర్వాతే అమ్మాయికి పెళ్లిచేయవచ్చనే.. నిబంధనపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన పెంపొందిస్తున్నాం.

**- శ్రీలక్ష్మి, ప్రాజెక్టు డైరెక్టర్, ఐసిడిఎస్, వైఎస్ఆర్ జిల్లా**





# కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భూపేష్ రెడ్డి

**కొండాపురం మేజర్‌న్యూస్:** కొండాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి కార్య కర్తల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, హయాంలో జరిగినటు వంటి అభివృద్ధిని, అదేవిధంగా బాబుతో నేను అనే కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి వివరిం చాలని అలాగే తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోప్రతిఒక్కరికివివరించి ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు నాయ కులకు సూచిం చారు, కార్యక్రమంలో, టిడిపి కడప పార్లమెంటు అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ,రాంప్రసాద్ రెడ్డి, బుక్కన్న గారి చంద్రశేఖర్ రెడ్డి,బీసీసెల్‌నియోజకవర్గఅధ్యక్షుడు విష్ణు ప్రసాద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, మండలఅధ్యక్షురాలుపద్మజ, కార్యకర్తలు పాల్గొన్నారు

# మిట్స్ కళాశాలలో భారత సైనిక దళాల పతాక దినోత్సవం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నందు శుక్రవారం "భారత సైనిక దళాల పతాక దినోత్సవాన్ని" మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్స్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ మాతృభూమి కోసం తన,ధన,మాన,ప్రాణాలను ఫణంగా పెట్టిన వీర జవానులను స్మరించుకున్నారు.దేశంలో ఉన్న ప్రజలందరూ సుఖఃసంతోషాలతో జీవిస్తున్నారు అంటే సరిహద్దులలో ఉన్న మన వీర జవానుల యొక్క త్యాగ ఫలితమన్నారు.ఎన్.సి.సి ద్వారా దేశం కోసం పని చేసే అవకాశాన్ని అంది




పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మాతృభూమికి కోసం త్యాగ నిరతిని అందించి దేశ ప్రజలందరినీ సుఖశాంతులతో ఉంచిన సైనిక వీర జవానులకు కృతజతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్స్ వీర జవానుల సాహసాన్ని గుర్తుచేసుకొని, మేము కూడా అవకాశం వస్తే దేశ రక్షణలో పాల్గొంటామన్నారు. ఎన్.సి.సి క్యాడెట్స్ కళాశాల లో వీర జవానుల సహాయార్థం సుమారు రూ.10 వేలు విరాళాలను సెకరించారని,సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్,చిత్తూరుకు అందజేయడం జరుతుందని వైస్ ప్రిన్సిపాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్,ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైపు యువత చూపు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని యువత కాంగ్రెస్ వైపు చూస్తున్నదని, యువజన సంక్షేమం కోసం నిజాయితీగా పని చేస్తుందని, యువత నమ్ముతోందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డితులసిరెడ్డిఅన్నారు. శుక్రవారం రాజంపేటకు చెందిన కాంగ్రెస్ నేత అత్తింజేరి శ్రీనాథ్ ఆధ్వ ర్యంలో ఆ నియోజకవర్గానికి చెందిన బొమ్మిశెట్టి హరినాథ్, శివ, వంశీ తదితర యువకులు వేంపల్లెలో తులసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం యువతకు అన్యాయం చేశాయని విమర్శించారు. దేశ వ్యాప్తంగా 14 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉండగా మోడీ ప్రభుత్వంభర్తీచేయకుండా నిరు ద్యోగ యువతకు తీరని ద్రోహం చేస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో 2 లక్షల30 వేలు ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉండగా జగన్ ప్రభుత్వం భర్తీ చేయలేద న్నారు. ప్రత్యేక హోదా సాధించి ఉద్యోగాల విప్లవంతీసుకువస్తామని చెప్పి చేతులు పైకెత్తిందని వైకాపా ప్రభుత్వంపై తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ పారిశ్రామిక వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావడం లేదన్నారు. ఉన్నపరిశ్రమలు రాష్ట్రం వదిలి వెళ్లి పోతున్నాయని, ప్రైవేటు రంగంలో యువతకు ఉపాధి లభించలేద న్నారు. స్వయం ఉపాధి పథకాలు అమలు కావడం లేదని, యువత జగన్ పాలన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రభుత్వ ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసేవ న్నారు. రాజీవ్ యువ కిరణాలు పథకం ద్వారా ప్రైవేటు రంగంలో యువతకి ఉపాధి లభించేద న్నారు. రాజీవ్ యువశక్తి పథకం ద్వారా స్వయం ఉపాధి పథకాలు పెద్ద ఎత్తున అమల య్యేవని తులసిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికా రంలోకి వస్తే యువజన సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, బడ్జెట్ కేటాయింపులు పెంచుతుందని తులసిరెడ్డి భరోసా ఇచ్చారు.

# నిరాశ్రయులకు దుప్పట్లు వితరణ

## దాతల సహాయంతో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్..



**కడప మేజర్‌న్యూస్ :** చలికాలం మొదలైన సందర్భంగా చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో నిరాశ్రయులకు దాతల సహాయంతో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కడప నగరంలోని రోడ్లపై ఉన్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది, గురువారం రాత్రి దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో దాతలు ముఖ్య అతిథులురీజినల్ మేనేజర్ పురుషోత్తం రెడ్డి, ఏపీజీబీ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శివారెడ్డి, ఏపీజీబీ అసిస్టెంట్ మేనేజర్ సురేష్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి, టీ నారాయణ రెడ్డి, శ్రీరామ స్వరాజ్య భజన బృందం అధ్యక్షులు పోలు ఓబుల్ రెడ్డి లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఎప్పుడూ అందుబాటులో ఉండి పలు సేవలు అందించడం అభినం దనీయమని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు, చలికాలం మొదలైందాన చలి తీవ్రతకు రోడ్లపై ఉన్న అనాధలు యాచకులు ఇబ్బంది పడకూడదని మంచి ఆలోచనతో వారికి దుప్పట్లు పంచిపెట్టాలని ఆలోచనతో ఒక మంచి కార్యం చేపట్టడం సంతోషకరమైన విషయమని అన్నారు, ప్రతి ఒక్కరూ మానవత్వంతో మనకు ఉన్నదాంట్లోనే కొద్దిగైనా సహాయపడాలి అనే ఆలోచన కలిగితే, మానవులంతా సంతోషంగా జీవిస్తార న్నారు, కడప జిల్లాలో ఎన్నో రకాలుగా నిరాశ్రయులకు సేవలందించడం అభినందించదగ్గ విషయమని అన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ మెంబర్స్, బాబు, గంగా ప్రసాద్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, సునీల్ రెడ్డి, యేసయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు..

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఏవీ లక్ష్మీదేవమ్మ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పలు కార్యక్ర మాలలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఏవి లక్ష్మి దేవమ్మ స్థానిక కేజీఎన్ ఫంక్షన్ హాల్లో ములకలచెరువు చెందిన అనిపిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు అనిపి రెడ్డి నాగేందర్ రెడ్డి, అనూష రెడ్డి వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మద్దినాయన పల్లి పంచాయతీ దారంవారిపల్లిలో నూతన గృహప్రవేశ కార్యక్రమం మరియు మదనపల్లిలో నూతనంగా ప్రార ంభించినసుమన్‌టీవీకార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమలలో పాల్గొన్నారు. కాసేపు తమ అభిమానులతో ముచ్చటించారు. కార్యక్రమంలో రాజశేఖర్,బడా అమరేశ్వర్ రెడ్డి,ఎర్రగుడి సురేష్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణలోని మైదుకూరు రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన సిఎంఆర్ షాపింగ్ మాల్ ను శుక్రవారం సినీ నటి పాయల్ రాజ్ పుత్, సినీ నటి, యాంకర్ రష్మి గౌతమ్ కలిసి ప్రారంభించారు. మహిళలకు, చిన్నారులకు, పురుషులకు కావాల్సిన అన్ని రకాల వస్త్రాలను షాపింగ్ మాల్ నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఎంఆర్ షాపింగ్ మాల్ అధినేత మావూరి వెంకట రమణ మాట్లాడుతూ రాయలసీమలోనే అత్యంత పెద్ద షోరూంను ప్రొద్దుటూరు లో ఏర్పాటు చేశామన్నారు. ప్రొద్దుటూరు, కడప జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాణ్యత, మన్నిక, అధునాతన డిజైన్లు, అందరు మెచ్చే స్టైల్ లో స్టాక్ అందుబాటులో వుంటుందని వివరించారు. ఈ కార్యక్ర మంలో షోరూమ్ అధినేత కుటుంబ సభ్యులు వెంకట పద్మావతి, వెంకట బాలాజీ, బుశెట్టి రాజశేఖర్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని రాయల చెరువు గట్టు పైన వెలసిన శ్రీ భైరవ స్వామి గుడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఈనెల 6,7,8వ తేదీలలో గుడి వద్ద వివిధ కార్యక్రమాలు జరిగాయి. చివరి రోజున విగ్రహ ప్రతిష్ట కార్యక్రమము జరుగుతుందని బలిజ కమిటీ కార్యవర్గ సభ్యులు తెలపడంతో చుట్టుప్రక్కల గ్రామాల నుండి భారీగా ప్రజలు తరలివచ్చారు. ఎక్కువగా మహిళలు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని సంప్రదాయ ప్రకారం గుడి వద్ద పూజా కార్యక్రమాలునిర్వహించారు.అనంతరంకమిటీవారుఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిని శాలువాలతో సత్కరించారు. అ.డా చైర్మన్ గురు మోహన్, బద్వేల్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ రమణారెడ్డి, ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సిఎం భాషా, చెన్నురాజశేఖర్,మండలకోఆప్షన్‌నెంబర్ అల్లా, ఓబన్న ,రాళ్లపల్లె నరసింహులు ,భూతప్ప,రమణయ్య,గురప్ప,ఎస్సైమల్లికార్జున్‌రెడ్డి,పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



# దర్గా నిర్మాణమునకు విరాళం

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కర్చుకుంటపల్లి గ్రామంలో దర్గా నిర్మాణమునకు జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి రూ 50 వేలు విరాళంగా అందించారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ వెంకటరమణ కులాయప్పలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు దర్గా నిర్మాణమునకు విరాళం అందించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.



# అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నయ్య బ్యూరో, మేజర్ న్యూస్** : పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంస్థ ఎస్ కె ఎఫ్ డి సి పథకం ద్వారా మంజూరైనమురుగునీటిశుద్ధి వాహనాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ప్రారంభిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం వివిధ సబ్సిడీ రుణాలు మం జూరు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ సబ్సిడీ రుణాలు సద్వి నియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాల న్నారు. అన్న మయ్య జిల్లాలో స్వచ్ఛత ఉద్యమి యువజన పథకంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో పనిచేయుచున్న సఫాయి కర్మచారుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 31.67 లక్షల విలువ చేసే మురుగునీటి శుద్ధి వాహనాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రభుత్వ సబ్సిడీ15.06 లక్షలు పోగ మిగిలిన16.60,946రూపాయలు 72 కంతులలో లబ్ధిదారుడుతిరిగిచెల్లించాల్సి ఉంటుంద`న్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకట సుబ్బయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల చూపు ‘హస్తం’ వైపు మళ్లీంది

– డీసీసీ మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ వరసగా విజయాలు సాధించుకుంటూ దూసుకు పోతువుందని, రాష్ట్ర ప్రజలచూపు కూడా హస్తం వైపు మళ్లీందని అన్నమయ్య జిల్లా డీసీసీ మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు.మొన్న జరిగిన ఎన్నికల్లో కర్ణాటకలో విజయం సాధించి అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మరల తెలంగాణలో భారీ మెజార్టీతో విజయం సాధించి తెలంగాణలో కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం వైపు చూస్తున్నారని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. పొరుగు రాష్ట్రాలైనకర్ణాటక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆంధ్ర రాష్ట్ర తెలుగు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 2024వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ తరపు నుండి కచ్చితంగా సుమారు 30- 40 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీలో అడుగు పెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి



చెందాలంటేఅదికేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంది.కాబట్టిరాష్ట్ర ప్రజలు ఇప్పటికైనా మేలు కొని రాబోయే 2024వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీకు పట్టం కట్టాలని ఆయన మైనార్టీతో పాటు అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు.

# రైతుకు అండగా వైకాపా ప్రభుత్వం

– జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి – మండల వ్యాప్తంగా 400 మంది రైతులకు సబ్సిడీపై పైపులు పంపిణీ..

**వేంపల్లె మేజర్ న్యూస్:** రైతుకు అండగా వైకాపా ప్రభుత్వం నిలుస్తోందని వేంపల్లె జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనం వద్ద ఏపిఐఐసి డైరెక్టర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, వైకాపా రాష్ట్రనేత ఆర్.వేణుగోపాల్ మరియు వ్యవసాయ అధికారులతో కలిసి రైతులకు సబ్సిడీపై పైపులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో రైతులకు న్యాయం చేయాలనే సదుద్దేశంతో అవసరమైన నాణ్యమైన బ్రాండెడ్ పివిసి పైపులను 50 శాతం సబ్సిడీతో ఇవ్వడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 400 మంది రైతులకు సబ్సిడీపై పైపులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రైతుకు మేలు చేయాలన్న ఆలోచనతో జిల్లా కలెక్టర్ వి.విజయ రామరాజు, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి లతో మాట్లాడి సగం ధరకే నాణ్యమైన పివిసి పైపులు అందేలా చోరవ చూపారని, పులివెందుల నియోజక వర్గంలోని 7 మండలాలకు చెందిన రైతులకు ఈ అవకాశం దక్కడం గుర్తించుకోదగ విషయమ న్నారు. అంతేకాకుండా గత టిడిపి ప్రభుత్వ హయాంలో మార్కెట్ ధరకు, ప్రభుత్వం ఇచ్చే ధరకు పెద్ద తేడా ఏమీ ఉండేది కాదన్నారు. ప్రస్తుత జగనన్న ప్రభుత్వంలో రైతు పక్షపాతిగా సగం ధరకే పైపులు అందజేయడం శుభపరిణా మన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో వ్యవ సాయ అధికారి రాజేంద్రప్రసాద్, ఆర్బికే కేంద్రాల సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సబ్సిడీపై పైపులను రైతులకు పంపిణీ చేస్తున్న నాయకులు, అధికారులు

# పుట్టగొడుగులపై అవగాహన కార్యక్రమం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం,వై కోట పంచాయతీ తిరుడుపల్లి గ్రామం నందు పుట్టగొడుగులపై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ వైయస్సార్ ఉద్యాన కళాశాల ఆచార్యులు డాక్టర్ రూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రూత్ మాట్లాడుతూ గ్రామంలో రైతులు పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన కలిగి వ్యాపార అభివృద్ధికి కృషి చేసుకొని లాభసాటిగా పుట్టగొడుగులు సాగును పెంపొందించుకోవాలని ఆమె తెలిపారు. ముఖ్యంగా పుట్టగొడుగులుసాగుపై అందుకు అవసరమైన పాలిథిన్ కవర్లను, వేప నూనె, ఫార్మీలిన్, నువీన్, మలథీయాన్ తదితరలను ఏర్పాటు చేసుకుని రైతులు పుట్ట గొడుగుల సాగుపై అవగాహనపెంపొందించు కోవా లని ఆమె తెలియజేశారు. ముఖ్య ంగా దీనిపై ఉద్యాన కళాశాల విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశామని తద్వారా రైతులకు మేలైన వసతులుగా పుట్టగొడుగుల సాగును చేసుకోవాలని డాక్టర్‌రూత్‌గ్రామస్తులకువివరిం చారు.ఈ సందర్భంగా కుప్పం హరి, మూరముట్ల వెంకటలక్ష్మమ్మ, నరసమ్మ, మొదలైన లబ్ధిదారులకు ముష్ ప్లేట్లను అందించారు.కాగా కార్యక్రమంలో ఆఖరి సంవత్సరం చదువుతున్న మానస, గీత, కావ్య పూజిత్, మేఘన తది తరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొత్త గుంట పల్లె కూతురోలు గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామికి నిర్వహించిన ప్రత్యేక పూజలు జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి పాల్గొన్నారు శుక్రవారం అయ్యప్ప స్వామి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు కొత్తగుంట పల్లె కొత్త రోడ్ లోని గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు అయ్యప్ప మాల ధర్నా ధరించి 41 రోజు ప్రత్యేక పూజలు చేసి ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు శుక్రవారం గురుస్వామి ద్వారా మాలాధారణ వేసిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని అయ్యప్ప కొండకు బయలుదేరుతున్న శుభ సందర్భంగా పిలిపించి ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరడంతో ఆయన అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని అయ్యప్ప కొండకు బయలుదేరారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:** వేంపల్లె సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఈ శివ దినేష్ తెలిపారు. శనివారం ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకుగాజులపేట,బస్టాండుఏరియా,పాతపేట, మెయిన్ బజార్, అమ్మవారిశాలవీధి, ఎమ్ఆర్ఓ కార్యాలయం, చైతన్య స్కూల్ ఏరియా, రాజీవ్ నగర్ కాలనీతో పాటు స్థానిక అడ్డరోడ్డు నుంచి పులివెందుల రోడ్డులోని ఫైర్ స్టేషన్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వర్షాలకు దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించిన టిడిపి నాయకులు గంటా నరహరి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం పరిధిలోని మేక వారి పల్లి శవనవారి పల్లి లో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న అరటి తోటను రాజంపేట నియోజక వర్గం టిడిపి నాయకులు గంటనరహరి టిడిపి శ్రేణులు కలిసి శుక్రవారం పరిశీలించారు ఆయన మాట్లాడుతూచంద్రబాబునాయుడుముఖ్యమంత్రిగాఉన్నప్పుడు ఎన్ని తుఫానులువచ్చినాకూడారైతులకుఅండగా నారా చంద్రబాబు నాయుడు నిలబడ్డారు అని అన్నారుఅలాగే ప్రభుత్వం నష్టపో యినరైతు లకువెంటనే స్పందించి ఆదుకోవాలనిఆయన ప్రభుత్వాన్నిడిమాండ్‌చేశారు.టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు ఎంపిక

**వేంపల్లె మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటిలకు స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలవిధ్యార్థిని కంతూరి పల్లవి ఎంపికైనట్లు హెచ్ఎం నారాయణమ్మ తెలిపారు. డిసెంబర్ 16 నుంచి 21 తేదీల వరకు ఢిల్లీలో జాతీయ స్థాయి పోటీలు జరుగుతాయని చెప్పారు. విధ్యార్థిని ఎంపిక పట్ల హెచ్ఎం, ఉపాధ్యాయులు, పిడి విజయ భారతి హర్షం వ్యక్తం చేసి, అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.





# అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పైడేపల్లి కిషోర్

**తొండూరు మేజర్ న్యూస్ :** అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పైడిపల్లి కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తొండూరులోని ఎస్ఎఫ్ కార్యాలయము నందు డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ కొత్తగా ఓటు రిజిస్ట్రేషన్ కొరకు యువతి యువకులు మీ ఆధార్ కార్డు టెన్త్ క్లాస్ మార్క్స్ మేమ జిరాక్స్ ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని మీ బిఎల్ఓ లను సంప్రదించాలని అలాగే 2024 జనవరి ఒకటో తారీకు కు 18 సంవత్సరాలు వచ్చినా కూడా అప్లికేషన్ సబ్మిట్ చేసుకోవచ్చని అలాగే ఓటు షిఫ్టింగ్ చేసుకోవచ్చునని ఓటర్ నమోదుకు ఇది చివరి అవకాశం అని ఫైనల్ లిస్టు 2024న విడుదల కావడం జరుగుతుందని అలాగే తమ గ్రామాలలో ఓటర్ నమోదు క్యాంపు ప్రతి సచివాలయంలో నిర్వహించడం జరుగుతుందని రేపు అనగా తొమ్మిదవ తారీకు లాస్ట్ డేట్ అని యువత ఉపయోగించుకోవాలని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు.

# మహిళా శక్తి పథకం ద్వారా ఆటోలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడా



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహిళా శక్తి పథకం ద్వారా మంజూరైన 4 ఆటోలను రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఒంటిమిట్ట మండల కేంద్రంనందు లబ్ధిదారులు చింతకాయల వెంకటసుబ్బమ్మ మహీంద్రా ఆటో, యాకసిరి ఆదిలక్ష్మి మహీంద్రా ఆటో, సిద్దవటం మండలం కల్లోజీ. ఇందిర, ప్రసన్న కుమారి బజాజ్ ఆటో పంపిణీ చేయడం జరిగినది.మహిళల్లో ఆర్థిక భరోసా కల్పించేందుకు 4 ఆటోలో మొదటగా ప్రాయాణించి టికెట్ చెల్లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళల్లో ఆర్థిక భరోసా కల్పిం చేందుకు ఉన్నతి మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. లబ్ధిదారులు ఆటో కొనుగోలుకు అయ్యే ఖర్చులో కేవలం 10 శాతం మాత్రమే శక్తి కార్యక్రమం కింద మహిళలకు చెల్లిస్తే సరిపో తుందని, మిగతా 90 శాతం రుణం సెర్ఫ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈ రుణానికి ఎలాంటి వడ్డీ ఉండదన్నారు.మహిళలుఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అందులో భాగంగా నిరంతరం ఆదాయం పొందేలా చేయూత నిచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా వడ్డీలేని రుణాలు అందిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలపై ఎలాంటిభారంపడకుండా రుణాలు చెల్లిస్తూ సొంత కాళ్లపై నిలబడేందుకు ఉన్నతి మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించార న్నారు. దీని ద్వారా ఆటోలు ఇవ్వడం జరుగుతుందన్నారుబిలి.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి , రాష్ట్రడైరెక్టర్ఆకేపాటీవేణుగోపాల్ రెడ్డి ,ఒంటిమిట్ట మండల వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి, చింతరాజు పల్లి రమణ నాయుడు , ఎంపీటీసీ నారాయణ రెడ్డి , పిడుగు సుబ్బారెడ్డి కట్టానారాయణ,భాస్కర్ సలాబాద్ కృష్ణారెడ్డి మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు రెడ్డి , మట్లి నారాయణరెడ్డి , మనుబోలు వెంకట సుబ్బయ్య,గంగ పేరూరు కృష్ణారెడ్డి , విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్న ప్రసాద వితరణ



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో చాపాడు మండలం అల్లాడు పల్లె గ్రామానికి రియల్ ఎస్టేట్ వ్యాపారి "పెరుగు నారాయణ యాదవ్'ఆర్థిక సహాయంతోమైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నకు ఆరోగ్య పరీక్షలు నిమిత్తం వచ్చు గర్భిణీ మహిళలకు మరియు రోగులకు "మాత అన్న ప్రసాద వితరణ" కార్యక్రమంలో భాగంగా సుమారు130 మంది కి అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దాత "పెరుగు నారాయణ యాదవ్" మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదనం అని అందులోను గర్భిణీ స్త్రీలకు రోగులకు అన్నదానం చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెరుగు నారాయణ యాదవ్,కొండపల్లి శేషగిరి రావు, గుత్తి వీర కిషోర్ యాదవ్, నారాయణ యాదవ్, వాగ్దాడం శివ శంకర్, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, సామాజిక ఆరోగ్య కేంద్ర డాక్టర్స్ మరియు సిబ్బంది లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గం ఇంఛార్జిగా ఎస్.రెడ్డిసాహెబ్

## నియోజకవర్గంలో మండలాలకు అధ్యక్షులు నియామకం – అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లా బకష్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గం ఇంఛార్జిగా ఎస్.రెడ్డిసాహెబ్ ను నియమిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లాబకష్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అల్లా బకష్ ముఖ్య అతిథిగా హాజరై నాయకులకు పదవుల కేటాయింపుతోపాటు నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా అల్లా బకష్ మాట్లాడుతూ కష్టపడిన వారిని గుర్తించి,పదవులు కేటాయించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.తెలంగాణలో రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఇవ్వడమే ఇందుకు నిదర్శన మన్నారు.మదనపల్లె నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి రెడ్డిసాహెబ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఇందులో భాగంగానే ఆయనను నియోజకవర్గ ఇంఛార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరించారు.పార్టీ కోసం కష్టపడకుండా,ప్రజా కార్యక్రమాలకు దూరంగా ఉన్న సమన్వయ కమిటీ సభ్యులను తొలగించినట్లు తెలిపారు.అనంతరం నియోజకవర్గం ఇంచార్జి ఎస్.రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పెద్దలకు,జిల్లా అధ్యక్షులు అల్లా బకష్ కు కృతజ్ఞతలుతెలిపారు.నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి,కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఆ దిశగా కార్యాచరణను రూపొందించుకుని విజయం సాధిస్తామని వెల్లడించారు. కాగా రెడ్డిసాహెబ్ నియామకంపై నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మదనపల్లె మండల అధ్యక్షుడిగా వై.సురేంద్రరెడ్డి, నిమ్మనపల్లె మండల అధ్యక్షుడిగా ముబారక్ ఖాన్లను నియ మిస్తూ అల్లా బకష్ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ వార్డు, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో మదన పల్లెలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాల న్నారు.అలాగే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటోందనితప్పనిసరిగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని,2024 ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు.ముఖ్యంగా కమిటీ నియామకాలతో పార్టీ బలోపేతమవుతుందని,ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లుపేర్కొన్నారు. ఇందులోభాగంగా అన్నమయ్య జిల్లాలో నియోజకవర్గ,మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబ్ పీర్, మహమ్మద్ రఫీ,ఎస్.కే.బాషా, మహమ్మద్ అలీ, బక్షు,నాగరాజ, చల్లా నాని, పాలేటి,సయ్యద్,శరత్ రెడ్డి, సోము, బయ్యా రెడ్డీ,అర్బాజ్, రవి,చెన్నకృష్ణ, రూతూ,మంజునాథ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజంలో బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం

## – ఐసిడిఎస్ సిడిపిఓ ఎ.సుజాత పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బాల్యవివాహాల రహిత సమాజానికి కృషి చేద్దామని ఐసిడిఎస్ సిడిపిఓ ఏ.సుజాత పిలుపునిచ్చారు.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,మదనపల్లెలో నయా చేతనా 2.0,పహల్ బద్లావుకి,కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణి మాట్లాడుతూ పేదరికం,అవగాహనలోపం,నిరక్షరాస్యత వలన బాల్య వివాహాలనే దురాచారం 21వ శతాబ్దంలో కూడా కొనసాగుతోందన్నారు.చట్ట ప్రకారం 18 సంవత్సరాలు నిండని స్త్రీ వివాహానికి అనర్హురాలు,కాబట్టి ఆలోపు వివాహం చేసుకుంటే బాల్య వివాహంగా పరిగణించబడి తీవ్ర పరిణామాలకు దారితీస్తోందన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసీడీఎస్ ప్రాజెక్టు సిడీపీఓ సుజాత మాట్లాడుతూ కోవిడ్ తరువాత బాల్యవివాహాల శాతం ఏపీలో పెరిగిందని, కేవలం ఒక మదనపల్లె ప్రాంతంలోనే 60 మంది టీనేజీ గర్భవతులున్నారని,వారుఅనేకఅరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థినులకు బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు శాంతమ్మ,చంద్రకాంత,ఫోర్డ్ ఎన్జీఓ వ్యవస్థాపకురాలు లలితమ్మ,రామ్మూర్తి కళాశాల అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

## – ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ ఎం.ఎస్.మురళి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాలు ప్రతీ ఏడాది డిసెంబర్ మూడో తేదీ నుండి తొమ్మిదో తేదీ వరకు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు.ఇందులో భాగంగా దివ్యాంగుల దినోత్సవాన్ని డిసెంబర్ 8వ తేదీ (శుక్రవారం) మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువు మిట్ట నందు గల నందువెలుగుసంస్థ నందు ఘనంగానిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికిమదనపల్లె ఆర్డీఓ ఎం.ఎస్. మురళి ముఖ్య అతిథిగా హాజరై అమూల్యమైనమాటలను అందరితో పంచుకుంటూఈ వెలుగు సంస్థ కీలకంగా దివ్యాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించి తద్వారా నవ సమాజ స్థాపనలో వారినిభాగ స్వామ్యం చేయడం ద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలని నిర్ణయించిందని తెలిపారు.దివ్యాంగులు అంటే చాలా మందికి చిన్న చూపు ఉందని కానీ అన్నీ ఉన్నవారికంటే వారు ఏ మాత్రం తీసిపోన్నారు.వెలుగుచిన్నారుల నృత్య ప్రదర్శనను వీక్షించారు.ఆటలపాటలలో గెలుపొం దిన వెలుగు చిన్నారులకుబహుమతులుఅందజేసివారిని అభినందించారు.చివరగావెలుగుసెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మీ,వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి,వెలుగు సిబ్బంది అందరూకలసిఆర్డీఓని మొమెంటో, శాలువాలతో ఘనంగాసత్కరించారు.ఈకార్యక్ర మంలో, గ్రామ జ్యోతి పారా లీగల్ వాలంటరీ సుభద్ర,వెలుగు సెక్రటరీఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మీ,వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి,వెలుగు సిబ్బంది,చిన్నారులు వృద్దులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి

## – ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

**వేంపల్లె మేజర్ న్యూస్:** అభివృద్ధి పనులకు సంబంధించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు అధికారులను ఆదేశించారు. ఇడుపులపాయలో నూతనంగా నిర్మిస్తున్న వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు పనులనుపాడాఓఎస్డీఅనిల్‌కుమార్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకుండాఅధికారులుచర్యలుతీసుకోవాలన్నారు. ఈనెల ఆఖరులో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే అంతలోపు పనులు పూర్తి చేయాలనిసంబంధితఅధికారులనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేటవైకాపాఇంఛార్జీవైఎస్‌కొండారెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు

# డిప్ ద్వారా గెలుపొందిన లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు మున్సి పల్ ఆఫిస్ నందు శుక్రవారం జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌ప్లాట్లలోఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్న లబ్ధిదారులకు పార దర్శకంగా డిప్ ద్వారా తీసిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి డిప్ లో పేర్లు వచ్చిన వారికి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ఎంఐజి అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాలను మెప్పించిన జగనన్న పాలన

ప్రజల ముందుకు సామాజిక సాధికార బస్సు యాత్ర - ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి




**కమలాపురం మేజర్‌న్యూస్ :** చెన్నూరు మండలం కొండపేట బ్రిడ్జి వద్ద ఈనెల 10వ తేదీన ఆదివారం జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, కడప జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబుపిలుపునిచ్చారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రమైన కమలాపురంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో బస్సు యాత్రపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని వర్గాలకు జగనన్న పాలనలో మేలు జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలుఅందించినయువనేత రాష్ట్ర ముఖ్య మంత్రి జగనన్నకు ఈ ఘనత దక్కుతుందన్నారు ఈ సామాజిక సాధికారిక బస్సు యాత్రలో పాల్గొనేందుకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు వైసిపి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి బస్సు యాత్రను జయప్రదం చేయాలన్నారు, రాష్ట్ర పరిశ్రమల శాఖ సలహాదారుడు రాజోలు వీరారెడ్డి, హార్టికల్చర్ సలహాదారుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు ఉత్తమ్ రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసులు రెడ్డి, వైసిపినాయకులు తదితరులు పాల్గొన్నారు..


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# పారిశుధ్యం పై నడుం బిగించిన చిట్వేలి, చెర్లోపల్లి పంచాయతీ





**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ తుపాను వల్ల అనేక ప్రాంతాలు నీరునిలిచిపోవడంఅపరిశుభ్రతకు నిలయా లుగా ఉన్న ప్రదేశాలలో కనీస సం రక్షణ చర్యలు చేపట్టాలి తక్షణమే స్పందించి చిట్వేల్ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చిట్వేలలో బ్లీచింగ్ చల్లించడం జరిగింది అలాగే చెర్లోపల్లి పంచాయతీ సర్పంచ్ సెక్రెటరీ చూపించిన చొరవ మిగతా వారికి ఆదర్శం కావాలి ప్రజా ఆరోగ్యం ఎంత ముఖ్యమో ప్రభుత్వాలకు పంచాయతీ సర్పంచులకు తెలియనిది కాదు అభివృద్ధి మాట దేవుడు ఎరుగు కనీసంప్రజాఆరోగ్య గురించి పట్టించుకో వాల్సినప్రజాప్రతి నిధులుఆయా పంచాయతీ లలో బ్లీచింగ్ తో పాటు స్ప్రే చేయించవ లసిందిగా మండల ప్రజలు చేతులు జోడించి కోరుతున్నారు వైరస్లు ఎక్కువై డెంగ్యూ మలేరియాలాంటి వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో ముందుగానే కనీస పరిశుభ్రతమైన దృష్టి పెట్టవలసిందిగా పంచాయతీ సిబ్బంది కోరడంఅందుకుమొట్ట మొదటి సారి గాచిట్వేలిచెర్లోపల్లి పంచా యతీఅధికారులు పంచాయతీలో బ్లీచింగ్ దగ్గరుండి సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి చేయిస్తూ ఉన్నారు నిజంగా ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల పైన ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టడం వారి బాధ్యత నిధులు లేవు అని షాక్కుగా ప్రజా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు కేవలం హోదాల కోసం అలంకా రప్రాయంగా పదవులను అధిరోహించకూడదు అభివృద్ధిని అటుఉంచితే ప్రజాఆరోగ్యసంబంధ విషయాలలో తక్షణమేస్పందించాల్సిన అవసరం ప్రజా ప్రతినిధులపైనప్రభుత్వంపైన ఉంది ఈ విషయంలో చిట్వేలిచెర్లోపల్లి పంచాయతీ సిబ్బందికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు



కడప నగరంలో కృష్ణా సర్కిల్ సమీపంలో సర్కిల్ దగ్గర నుండి పాలం పాపాయ వీధి వరకు నడిరోడ్డు పైన గబ్బు నీళ్ల కాలువ నీళ్ళు నిలిచి ఉన్నాయి ఇందులో వాహనాలు పోతు పోతు పడిపోయినారు కొందరు ప్రజలు నడుచుకుంటూ పోయేవాళ్ళ అక్కడ అక్కడ గుంతలు ఉన్నాయి అవి కనపడలేని పరిస్థితి మధ్యాహ్నం పూట కొందరికి గాయాలయ్యాయి ఇక్కడ ఉన్న ప్రజలు ఒకరి ఒకరు చెప్పుకుంటున్నారు ఇక్కడ ఉన్న ఒక వ్యక్తి హోటల్ షాహిదర్బార్ సెక్యూరిటీ మాట్లాడుతూ ఇక్కడ చాలా పరిస్థితి బాగాలేదు వ్యాపారస్తులు కూడా చేతులు ఎత్తేశారు హోటల్స్ కానీ ఇండ్లకు పోయే వాహనాలు కానీ సరియైన దారి లేకుండా తిరిగి వస్తున్నారు కొంతమంది ఇల్లులు హోటల్స్ అంగళ్లు కృష్ణా సర్కిల్ సమీపంలో ఉన్నాయి ఇక్కడ చూస్తే నీళ్లు మోకాలు లోతుగా నిలబడి ఉన్నాయి దీనిపైన ఏ అధికారి కూడా స్పందించడం లేదని ఇక్కడ ఉన్న ప్రజలు చెబుతున్నారు ఇక్కడ పరిస్థితి చూస్తే ఎవరు వస్తారో నడుచుకొని గుంతల్లో పడిపోతారో అని భయంతో గురి అవుతున్నారు ప్రజలు. దీనిపైన అధికారులు చర్య తీసుకుని త్వరగా ఈ నీళ్లు కాలువ గబ్బు నీళ్లు లేకుండా రోడ్డు సరియైన చేసి ప్రజలకు నడవడానికి వెహికల్స్ పోవడానికి రావడానికి క్లియర్ చేయాలని ఇక్కడ ఉన్న ప్రజలు కోరుకుంటున్నారు

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# ఘనంగా వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ జన్మదిన వేడుకలు



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులు, పలమనేరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, పాగొండ ఖలీల్ అహ్మద్, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బి. కొత్తకోట నగర పంచాయతీ లోని జ్యోతి బస్టాండ్ లో బాణాసంచా కాల్చి, భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, బి. కొత్తకోటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామచంద్ర యాదవ్, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ భాష, మండల కో ఆప్షన్ సభ్యులు నాసిర్ వల్లి, బీరంగి సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు బలరామి రెడ్డి, కుంచె శ్రీనివాసులు, చిన్నపరెడ్డి, భీమగాని ప్రభాకర్ రెడ్డి, సలీం, పాగొండ రఫీ, సల్మాన్, శంకర్ రెడ్డి, సద్దాం, సాయి, సాబు, నరసింహులు నాయుడు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దవటం ఎస్సై ను కలిసిన ఉప మండలాధ్యక్షులు శ్రీనివాసులు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిద్దవ టం ఎస్సై పెద్ద ఓబన్నను శుక్రవారం ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరంఉపమండలాధ్యక్షులుఎస్సైనుశాలువాతో సత్కరించారు. కార్యక్ర మంలో వైఎస్ఆర్సీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**కె.వి.పల్లి మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పార్టీలుకు అతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పీలేరు శాసనసభ్యులు చింతల రామ చంద్రారెడ్డి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మహాల్ రాజుపల్లి పంచాయతీలో వివిధ గ్రామాలలో గడపగడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి రాబోయే ఎన్నికలలో వైయస్సార్ పార్టీని ఆదరించి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలావతమ్మఎంపీపీఈశ్వరమ్మ, జడ్పిటిసి గజ్జలశృతి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తహసిల్దార్ నరసింహులు మండల వివిధ స్థాయిల అధికారులు వైసీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దీక్ష...ఆరోగ్య రక్ష...

## అయ్యప్ప స్వామి అంబులం పూజలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** అయ్యప్ప దీక్ష ఆరోగ్య రక్ష అని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లు అన్నారు.గురువారం రాత్రి లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నెపాడు గ్రామం పర్వతరెడ్డి గారిపల్లె లో వైఎస్ఆర్ సిపి నాయకుడు గజేంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి అంబులం పూజలో శ్రీకాంత్ రెడ్డి,మోహన్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు.అంబులం పూజ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 18 మెట్ల మండపం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అయ్యప్ప మాలధారణ స్వాములు, గురుస్వాముల భక్తి పాటలతో ఈ ప్రాంతం పులకరించింది. పూజ అనంతరం భారీ ఎత్తున భిక్ష ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి,మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణం నియమాల తోరణం అని చిన్నా పెద్ద అని తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్ధమన్నారు.ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకుదూరమైసంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడినజీవన విధానం, ధార్మికభావాలుఅలవడుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి,మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య,జనార్ధన్ రెడ్డి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా సితారా రెస్టారెంట్ ప్రారంభం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** పట్టణంలోని హెూమస్ పేట నాగదస్తగిరి రెడ్డి హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సితార రెస్టారెంట్ ను శుక్రవారంఎమ్మెల్యేరాచమల్లుశివప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు పాల్గొన్నారు.



# ఈనెల 10న ఉచిత గుండె వైద్య శిబిరం

## – పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వేంపల్లె మేజర్ న్యూస్:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10 వ తేదీన కిమ్స్ హాస్పిటల్ పర్యవేక్షణలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మానవత ఛైర్మన్ బి.చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా జిఆర్బిఎస్, బిపి, ఇసిజి, 2డిఎకో పరిక్షలతో పాటు అవసరమ్కెన మందులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఈ ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఫోన్.9642757744 నెంబర్ ద్వారా ఎన్రాల్మెంట్ నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు శ్రీచైతన్య పాఠశాల ఆవరణలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, అధ్యక్షుడు చల్లా బాలాజీ, కోశాధికారి శ్రావణ్ కుమార్ తదితర మానవత ప్రతినిధులు పాల్గొన్నారు.

# పత్ర్ర కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు గృహెూపకరణాలు (ప్రెషర్ కుక్కర్లు) వితరణ

## దివ్యాంగుల సేవకు పత్ర్ర సంఘం ఎల్లప్పుడూ ముందుంటుంది – ఏపీ పత్ర్ర కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ కృష్ణమూర్తి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందులలో ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కార్యాలయంలో, అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలలో భాగంగా, వికలాంగుల నెట్వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికలాంగుల దినోత్సవ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణమూర్తి , ఇతర నాయకులు దివ్యాంగుల స్ఫూర్తి ప్రదాతలు లూయిస్ బ్రెయిల్ , హెలెన్ కెల్లర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వికలాంగుల దినోత్సవ కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. తదనంతరం దివంగత వైఎస్సార్ సీపీ నేత దంతల పుల్లయ్య అల్లుడు, పట్ర సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సారే విజయ్ కుమార్ సమకూర్చిన ప్రెషర్ కుక్కర్ లను 25 మంది దివ్యాంగుల కుటుంబాలకు నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం పట్ర సంక్షేమసంఘం రాష్ట్ర నాయకులను, వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథరెడ్డిని పలువురు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ





మూర్తికి స్థానిక పట్ర సంఘ నాయకులు జ్ఞాపికను అందించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథరెడ్డి, పట్ర కుల సంక్షేమసంఘంగౌరవఅధ్యక్షు గోసల గంగులయ్య, కదిరి మాజీ జెడ్పిటిసి ఉత్తన్న, పట్ర కులసంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సారే విజయ్ కుమార్, ప్రచార కార్యదర్శి మేకల ఉత్తన్న, సభ్యులు ముచ్చుకోట్ల సుధాకర్, మాలే చంద్ర, తాళ్లపల్లె రమణయ్య, చిత్ర శ్రీనివాసులు , ఎర్రగుడి పల్లె అంబేద్కర్ యూత్ బిరుసు ప్రతాప్, గణేష్, బాలు,మనోహర్,పుల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికారిక బస్సు యాత్రను జయప్రదం చేయండి

**చెన్నూరు మేజర్ న్యూస్:** ఈనెల 10వ తేదీన కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ కోరారు.శుక్రవారం ఎంపీపీ విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కొండపేట వంతెన వద్ద జరుగుతున్న సాధికార యాత్ర కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివిడుదలరజిని,మేరువ నాగార్జున, ఆదిమూలం సురేష్, కారుమూరి నాగేశ్వర రావు, సీదిలి అప్పలరాజు,కొలుసు పార్ధసారధి,వై.యస్. అవినాష్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు ఆర్. కృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు ప్రముఖ నటులు అలీ తోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు హాజరవుతా రన్నారు. కావున ఈ బస్సు యాత్రలో అందరూ పాల్గొని జయప్రదముచేయవలసినదిగాకోరారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఓసిమైనారిటీలకుప్రభుత్వము అనేకసంక్షేమ పథకాలద్వారా సమాన ప్రాతిపది కగా అందరికీ లబ్ధి చేకూర్చడం జరిగిందని మంత్రి పదవులు మొదలుకొని స్థానిక సంస్థల పదవులు వరకు అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికె దక్కుతుందన్నారు. గడిచిన నాలుగేళ్ళలో జగనన్న బీసీలకు పెద్దపీట వేయడంతో పాటు మైనార్టీలకు సామాజికంగాఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎనలేని కృషి చేశారని.కావున ఎస్సీ,ఎస్టీ బీసీ,ఓసి మైనార్టీలు పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాపతినిధులు వైఎస్ఆర్సిపి అభిమానులు అందరూకలిసిఈనెల 10వ తేదీన జరగబోయేటు వంటి కొండపేట బ్రిడ్జి వంతెన వద్ద జరుపు బీసీ సామాజిక సాధికారిక బస్సు యాత్రలో అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమములో చెన్నూరు సొసైటీ ప్రసిడెంట్ అల్లి శ్రీరామమూర్తి, తొగట క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి,కొండపేట సర్పంచ్ తుంగా చంద్రయాదవ్, బి.సి.నాయకులు దేవరశెట్టిజగన్నాధం,శంకవరంనరసయ్య,బి.సి.నాయకులు, గిద్దలూరురామాంజనేయులు,నాయీబ్రాహ్మన నాయకులు6నిత్యపూజయ్య,బి.సి.నాయకులుబొలా వెంకసుబ్బయ్య,శేఖర్,రాచినాయపల్లి, డా. పిచ్చయ్య,కొండపేటసుధాకర్‌పలువురు పాల్గొన్నారు.

# నీటి అవగాహన రాయలసీమకు రక్ష...పుస్తకావిష్కరణ సభ

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాయలసీమ అస్తిత్వ పోరాటానికి అనేక రకాల సవాళ్లు ఎదురవుతున్నాయని ఆ సవాళ్లను అధిగమించడానికి రాయలసీమ సమాజంలో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సృజన సామాజిక వేదిక కార్యాలయంలో నీటి అవగాహన రాయలసీమకు రక్ష పుస్తకావిష్కరణ సభకు సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం నివసిస్తున్న నేల గురించి మనకు తెలిసింది ఎంత? మన ప్రాంత సమగ్ర అభివృద్ధికి మన వద్ద ఉన్న ప్రణాళికలు ఏమిటి? అనే విషయంలో రాయలసీమ ఉద్యమం చేసిన కృషిని సమాజంలోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పుస్తకాన్ని రాయలసీమ నీట ఆ పుస్తకంలో వెలువరించారన్నారు. రాయలసీమ వెనుకబడ్డానికి ముఖ్యంగా ఈ ప్రజల్లో అవగాహన కొరవడ్డమే కారణంగా ఆమె తెలిపారు . గ్రామీణ స్థాయి ప్రజల వరకు తీసుకువెళ్లవలసిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా వెలువడినటువంటి దశరామిరెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరణ సభ ప్రొద్దుటూరులో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు .ఆదివారం



ఉదయం 10 గంటలకు మున్సిపల్ హైస్కూల్ ఆవరణలోని శ్రీ శక్తి భవన్లో పుస్తకావిష్కరణ పరిచయ సభ ఉంటుందని ఆమె తెలిపారు .ఈ సభకు జిల్లా వ్యాప్తంగా రైతులు ,మేధావులు, ప్రజాసంఘాల కార్యకర్తలు విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ హమీద్ ,రాష్ట్ర కోకన్వీనర్ మహమూద్ ,సృజన సామాజిక వేదిక శ్రీనివాసులురెడ్డి, పౌర హక్కుల సంఘం కార్యవర్గ సభ్యుడు సురేష్, జె వి వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తవా సురేష్ రెడ్డి ,రాయలసీమ విద్యార్థి శక్తి కార్యదర్శి హరిత, రాయలసీమ మహిళా శక్తి కార్యదర్శి వడ్ల లక్ష్మీదేవి, చైతన్య మహిళా సంఘం కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల నిరసనగా...విగ్రహానికి పాలాభిషేకం...

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** బాపట్లజిల్లా, బాపట్ల మండలం, భర్తిపూడి గ్రామంలో తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.గుర్రప్ప యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పొట్టిపాడు రోడ్ నందు వున్న ఆ మహానీయుని విగ్రహాన్ని పాలతో శుద్ధిచేసి, పూలమాల వేసి నివాళులు అర్పించారు , రాష్ట్రంలో యువతకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించలేక పోవడంతో వారు అసాంఘిక కార్యక్రమాలకు, అకృత్యాలకు పాల్పడుతున్నారని, ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, వీటన్నింటికీ సరైన గుణపాఠం చెప్పే రోజు త్వరలోనే వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోకడపపార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గోమేధికమ్ సుదర్శన్, సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ సిజె.వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శిసి.సిద్ధయ్య,కడప పార్లమెంటరీ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామానాయుడు, కడప పార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.ఎస్. సుబ్బరాజు, కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.మల్లికార్జున,పట్టణనందమూరి యువ సేవాసమితికార్యదర్శులుఎమ్.బాల చెన్నయ్య, పల్లా మురళీ తదితరులు పాల్గొన్నారు.



# క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పక్కాగా పరిశీలన చేస్తున్నాం

- జిల్లాలో ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన దాదాపు పూర్తి - జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

- 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసుకోవడం జరుగుతోంది



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పక్కాగా పరిశీలించడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన అంశంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన దాదాపు పూర్తి అయిందని తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల



నాయకులకు తెలియజేస్తున్నామని ఇందులో ఎటువంటి సందేహా లున్న వెంటనే తెలియజేయాలన్నారు. డెత్, షిఫ్టెడ్, రిపీటెడ్ ఓట్లను ఒకటికి రెండుసార్లు మరలా పరిశీలించడం జరిగిందని డెత్ ఓటర్లకు సంబ ంధించి డెత్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాల న్నారు. వచ్చే సాధారణ ఎన్నికలలో 18 సంవత్సరాల పూర్తయిన వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని కళాశాలలు, డిగ్రీ కళాశాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఎన్రోల్ చేసుకోవడం జరుగుతోందన్నారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరినీ ఓటరుగా ఫార్మ్ 6 ద్వారా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు గతంలో డిలీట్ అయిన ఓట్లను బిఎల్వోల ద్వారా పోలింగ్ స్టేషన్ ల వారీగా పరిశీలించడం జరిగిందన్నారు. ఈనెల 9వ తేదీన అన్ని పోలింగ్ కేంద్రాలలోబిఎల్ఓ లను అందుబాటులో ఉంచి ఓటర్ ఎన్రోల్ చేసుకోవడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక అతి సమశ్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మహిళాపోలీసులను నియమించి మహిళా ఓటర్లకు సహకరించడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాకు సంబ ంధించి ఎటువంటి సమస్యలున్నా వెంటనే పేపర్ రూపంలో తెలియజేయాలన్నారు. కార్యక్రమంలోడిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, ఆర్డీఓలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నారు సరిగాపండక రైతు నష్టపోతే నర్సరీ యజమానే పంట నష్టపరిహారం చెల్లించే చట్టం తేవాలి

- రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ



**మైదుకూరు మేజర్ న్యూస్ :** రైతునర్సరీల నుండి నారు తీసుకొని పంట వేసినటువంటి పంట సరిగా పండక రైతు నష్టపోతే నర్సరీ యజమానే పంట నష్టపరిహారం చెల్లించే విధంగా చట్టం ఉండాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ అన్నారు. మైదుకూరు పట్టణరైతు సంఘం సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఇప్పుడు రైతు నాటు వేసి పండించే ఏ పంటైన నర్సరీల నుండే కొనుగోలు చేసి పంట పండిస్తున్నాడని అయితే రైతులు చాలామంది నర్సరీల నుండి కొనుగోలు చేసినాటిన పంట కాపు దశకు వచ్చే వేళ దాని స్వభావం చూపి రైతు నష్టపోతున్నాడని ఈ దశ వరకు రైతు వేల రూపాయలు ఖర్చు పెడుతున్నాడని నర్సరీ వారు చేసిన తప్పిదం వల్లనే పంట నష్టపోతున్నందున రైతు పెట్టిన పెట్టుబడిని నర్సరీ యజమానే రైతుకు చెల్లించే విధంగా చట్టం ఉండాలని రమణ అన్నారు. అలా కాకపోతే రైతును నష్టపరిచే ఈ నర్సరీలను రద్దు చేయాలని రైతు సేవా సమితి అగ్రికల్చర్ అధికారులను కోరు తున్నది, అలా జరగకపోతే రైతు సేవా సమితి ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని నర్సరీల రద్దు కొరకు అలాగే అరకొర లైసెన్సు విధానం ఇచ్చిన అగ్రికల్చర్ అధికారులపై కూడా చర్యలు తీసు కోవాలని రాయలసీమ వ్యాప్తంగా ఉద్యమిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణతో పాటు రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్ ,శ్రీనివాసులు సంఘం సభ్యులుసుబ్బరాయుడు ,లక్ష్మయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి





**మైదుకూరు మేజర్ న్యూస్ :** డిసెంబర్ 27 న జరిగే మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జాతీయ కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్ లు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీవో నెంబర్ 30 సవరించి స్కిల్డ్,అన్ స్కిల్డ్,సెమీ స్కిల్డ్ వేతనాలు పెంచాలని, డ్రైవర్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకి ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే పార్క్ వర్కర్లు,స్కూల్ స్వీపర్లకు తదితరులకు హెల్త్ అలవెన్స్ అందివ్వాలని, కనీస వేతనాలు 26వేల రూపాయలు చెల్లించాలని, కరోనా విపత్తులో పనిచేసే మరణించిన కార్మికుల కుటుంబాలకు 50 లక్షల రూపాయలు చెల్లించాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవుల వేతనం విడుదల చేయాలని, జిపిఎఫ్ ఖాతాలు తెరవాలని, టైం స్కేల్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 30 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18,500 సాంఘిక భద్రత కల్పించాలని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించాలని 62 సంవత్సరాలు నుండి రిటైర్మెంట్ అయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు చెల్లించాలని తదితర డిమాండ్లపై సమ్మె నిర్వహిస్తున్నట్లువారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, అధ్యక్షులు గవ్వల వెంకటసుబ్బయ్య మైదుకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కళ్యాణ్, మహేంద్ర, హరి, కుమార్, సత్యరాజ్, ఆదినారాయణ, బాలు, జర్నీయ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**కె.వి పల్లి మేజర్‌న్యూస్ :** కె.వి పల్లి పంచాయతీ పరిధిలోని ఎర్రచేనుపల్లి సుద్దాలవాండ్లపల్లి మీదగా మారెళ్ళ రోడ్డు వరకు నూతనంగా రోడ్డు నిర్మాణానికి శనివారం జడ్పిటిసి గజ్జల శృతి పూజలు చేసి భూమి పూజ చేశారు. మండల కేంద్రానికి కిలోమీటర్ దూరంలో ఉన్న ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ఇటీవల ఎమ్మెల్యేచింతల రామచంద్ర రెడ్డి గడపగడపకు కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు తమ సమస్యలు ఎమ్మెల్యేకు మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని విన్నవించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే శనివారం పనులు చేపట్టడానికిఅనుమతులు ఇవ్వడంతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కన్వీనర్ గజ్జల శీను రెడ్డి, చిన్న ఎర్రం రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సైపుల్లాఖాన్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# వార్డులలో పఠనాలయాల ఏర్పాటుకు కృషి చేయాలి

టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పురపాలక సంఘ పరిధిలో దాదాపు 3 లక్షల జనాభాతో 35 వార్డులు ఉన్నాయని ఇంత మంది జనాభాకు ఒక ప్రభుత్వ శాఖ గ్రంథాలయం నాలుగైదు పురపాలక సంఘ పఠనాలయాలు మాత్రమే ఉన్నయని మదనపల్లె టౌన్ అపెక్స్‌వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు అన్నారు. దీనిపై పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇందులో అయన స్పందిస్తూ సీనియర్ సిటిజన్లకు పఠనాలయాలు అసలు అందుబాటులో లేవన్నారు. కొద్దిరోజుల క్రితం జరిగిన శాఖా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మదనపల్లి శాసనసభ్యులు నవాజ్ బాషాకి వార్డులలో పఠనాలయాలు ఏర్పాటు చేసి,అందులో తెలుగు,ఆంగ్ల దిన పత్రికలు అందుబాటులో ఉంచాలని కోరానన్నారు. దీనిపై ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ కమీషనర్ ను ఆహ్వానించి మదనపల్లెలో వీలైనన్ని వార్డులలో పఠనాలయాలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించవలసినదిగా సూచించడం జరిగిందని, గ్రంథాలయ పన్నుల రూపంలో ప్రతి యేటా లక్షలాది రూపాయలు పురపాలక సంఘ ఖజానాకు జమ అవుతున్నదన్నారు. కావున కౌన్సిల్ సహకారంతో మదనపల్లె పట్టణం లోని వార్డులలో పఠనాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి విగ్రహాలు ఊరేగింపు

**కే.వీ.పల్లి మేజర్‌న్యూస్ :** మండలంలోని అయ్యప్ప స్వామి భక్తులు గర్నిమిట్ట గ్రామ దేవత శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయంలో శనివారం అయ్యప్ప స్వామి సుబ్రహ్మణ్యం స్వామి వినాయక స్వామి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం ప్రత్యేక వాహనంలో స్వామివారి విగ్రహాలను అలంకరించి గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గజ్జల శృతి యూత్ లీడర్ గజ్జల శ్రీను రెడ్డి అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు



# రితీష్ కుమార్ రెడ్డి పాదయాత్రలో తండోప తండాలుగా జన సమీకరణ



**కలసపాడు ,మేజర్ న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు స్వర్గీయ బిజీ వేముల వీరారెడ్డి మనుమడు యువ నేత రితీష్ కుమార్ రెడ్డి చేపట్టిన పల్లె పల్లెకు రితీష్ కుమార్ రెడ్డి గ్రామస్థాయి పాదయాత్ర కలసపాడు మండలంలోని తెల్లపాడు క్రాస్ రోడ్ నుండి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ముత్తుముల అశోక్ కుమార్ రెడ్డి లు పాదయాత్రను ప్రారంభించారు ఈ సందర్భంగా అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన ప్రజల హక్కులకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్నారని ఆరోపించారు బిజీ వేముల వీరారెడ్డి మనుమడు రితీష్ కుమార్ రెడ్డి నియోజకవర్గ స్థాయిలో పలు సందర్భాలలో ప్రభుత్వం చేపట్టిన బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధి చేయడం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు.రితీష్ కుమార్ రెడ్డి చేపట్టిన విజయం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె తనయుడు రితీష్ రెడ్డి మాట్లాడుతూ కలసపాడు తెల్లపాడు రోడ్డు, కలసపాడు సగిలేరు బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని, మండలంలోని పలు గ్రామాల్లో వీధులలో డ్రైనేజీ ప్రజా జీవనానికి అవరోధంగా ఉందని వెలుగోడు ప్రాజెక్టు నుండి కలసపాడు పోరుమామిళ్ల చెరువులకు సాగునీరు అందించేందుకుప్రత్యేకకృషిచేస్తామని హామీ ఇచ్చారు.గ్రామాలలోఅభివృద్ధి ఏమాత్రం జరగ లేదని ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా బటన్ నొక్కుడు తోనే వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందనిఆయనఅన్నారు ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధన కారి రంతు, తెలుగు దేశం పార్టీ మండల యువత అధ్యక్షుడు కల్లూరి దుగ్గిరెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకట రామిరెడ్డి ఏడు మండలాల టిడిపిఅధ్యక్షులుబద్వేల్నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు కలసపాడు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.



# వాటర్ ప్యూరుఫైడ్ ప్లాంటు ప్రారంభించిన టీడీపి నేత సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి , మేజర్న్యూస్:** ఆకుల వెంకటేశ్వర్లు, అన్నయ్య వారి ఆహ్వానం మేరకు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు శుక్రవారం రాయచోటి పట్టడం మాసాపేట లోని లక్ష్మీ వెంకటేశ్వర వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ కస్టమర్లకు మంచి సర్వీసింగ్ అందించి వారి సంఖ్య రోజు రోజుకూ పెంచుకొని మన్ననలు పొందాలని అన్నారు. అనంతరం ప్రసాద్ బాబుకు యాజమాన్యం శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.సుగవాసిసత్య,కొట్టేశీను,కొట్టే రాజశేఖర్,మన్నేరు రాజా, ముత్తుకూరు రఫీ, జమాల్,శంకర్, గోపి, అల్లబకష్,రవి ప్రకాష్,లాయర్ సతీష్ రెడ్డి,బడిశెట్టి రవి,మన్నేరు రామాంజనేయులు పాల్గొన్నారు.



# సీఏ విద్యార్థిని ఆత్మహత్య

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** పురుగు మందు తాగి సిఏ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం శుక్రవారం వేకువ జామున మదనపల్లిలో జరిగింది. తీవ్ర విషాదం కలిగించిన విద్యార్థిని ఆత్మహత్యకు సంబంధించి మృతురాలి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తంబళ్లపల్లి నియోజకవర్గం లోని పెద్ద తిప్ప సముద్రం మండలం, మల్లెలకు చెందిన స్వాతి (21) కడుపు నొప్పి తాల లేక శుక్రవారం వేకువజామున పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా కుటుంబీకులు గమనించి ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం బి కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి ఆమెను మెరుగైన వైద్యం కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం వేకువ జామున స్వాతి మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాడి పాల ఉత్పత్తిదారులను ఆదుకోవాలి

పాల డైరీ యాజమాన్యం గేదె పాలుకు గిట్టుబాటు ధర కల్పించి పాలను కొనుగోలు చేయాలి - ఆర్డీవో కార్యాలయం నందు పాడి రైతు మహిళలు నిరసన



**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలో పాత బస్టాండ్ కూడాలిలోని గాంధీ సర్కిల్లో సంజీవ్ కుమార్ తిరుమల పాల డైరీ అతని ఆధ్వర్యంలో సుమారు 100 మంది మహిళలు పాడి పరిశ్రమ రైతులు తమ పాల ఉత్పత్తులను అమూల్ డైరీ గానీ సంఘం డైరీ గాని దొడ్ల డైరీ గానీ అమృత డైరీ గాని హెరిటేజ్ డైరీ గానీ కొనుగోలు చేయడం లేదని మరియు వీరికి రావలసిన బిల్లులు సుమారు 70 లక్షల రూపాయలు చెల్లించలేదని గాంధీ సర్కిల్లో నిరసన వ్యక్తం చేసి సుమారు 50 లీటర్ల పాలను గాంధీ విగ్రహం మీద పోసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరము గాంధీ సర్కిల్ నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వచ్చి ఆర్డిఓ ఆఫీస్ ముందర 50 లీటర్ల పాలను క్రింద పారపోసి నిరసన తెలిపి పాల డైరీలు పాడి పరిశ్రమ రైతుల పాలను తిరిగి కొనుగోలు చేయాలని వీరికి గిట్టుబాటు ధర కల్పించి రావాల్సిన బిల్లును తక్షణమే చెల్లించాలని ఆర్డిఓ ఆఫీస్ కార్యాలయం ముందర కూర్చొని ధర్నా నిర్వహించారు అనంతరము స్థానిక ఆర్డిఓ కార్యాలయ ఏవో ఇక్బాల్ బాషా కి వినతిపత్రం అందజేసినారు. అనంతరం రైతు మహిళలుమాట్లాడుతూ జమ్మలమడుగు నియోజక వర్గంలో దాదాపు 100 గ్రామాలు పాడి పరిశ్రమపైనే ఆధారపడి ఉన్నాయని తెలిపారు ఒక్కొక్క గ్రామంలో 70 నుంచి 80 కుటుంబాలు పాల ఉత్పత్తి పైనే కుటుంబ జీవనం సాగుతుందని తెలిపారు ఇప్పుడు డైరీలు కార్పొరేషన్ పద్ధతిలో కుమ్మక్కై రైతుల వద్ద నుండి గేదె పాలు కొనుగోలు చేయకుండా వారికి తీవ్ర నష్టం కల్పిస్తూ ఆవు పాలు మాత్రం లీటరు 22 రూపాయలకు కొనుగోలు చేసి ప్రజలకు 70 రూపాయలు చొప్పున పాల ప్యాకెట్లు అమ్మడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు గేదె పాలకు గత రెండు నెలల నుండి రైతులకు మద్దతు ధర కల్పించకుండా 80 రూపాయలు కొనుగోలు చేసే పాలను 50కే డైరీ వారు తీసుకొని రైతులకు తీవ్ర నష్టం కల్పిస్తున్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాడి పరిశ్రమపై శ్రద్ధ చూపి డైరీలు రైతుల వద్ద నుండి పాలు కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు అలాగే గత ప్రభుత్వం పాడిపరిశ్రమకుసబ్సిడీరుణాలు ఇచ్చేదని ఈ ప్రభుత్వంలో ఎలాంటి సబ్సిడీలు రుణాలు పాల ఉత్పత్తిదారులకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకుడు పాములు బ్రహ్మానంద రెడ్డి సమ సమాజ సమితి నాయకులు వెంకటస్వామి మరియు రైతులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు



# తుమ్మకొండ ఎస్సీ కాలనీకి కుంట నుండి పొంచి ఉన్న ప్రమాదం

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని తుమ్మకొండ గ్రామపంచాయతీ లో తుమ్మకొండ హరిజనవాడ గ్రామస్తులు ఇటీవల కురిసిన భారీ తుఫానుల దాటికి వారి జీవితాలు అతలాకుతలం కావడం జరిగింది వారి గ్రామం పై బాగా నా కుంట ఉండడం నా కుంట కాలువలు కబ్జాకు గురికావడం ఆ కుంట నుండి వచ్చే నీరు కాలువలు లేకపోవడం వలన గ్రామం వైపు పొలాల వైపుకు వెళుతూ ఉంది పొలాలు వైపు వెళ్ళిన ఇబ్బంది పెద్దగా లేకపోయినప్పటికీ గ్రామం వైపు వాగు రావడంతో ఆ వర్షం కురిసిన రాత్రి ప్రజల పడిన ఇబ్బందులు వర్ణాతీతంగా ఉన్నాయి కనీసం ఎవరు కూడా ప్రజలు ఆరోజు రాత్రిపూట నిద్రించిన సందర్భాలే లేవని చిన్నపిల్లలు ముసలివారు చాలా ఇబ్బంది పడ్డారని వెంటనే స్పందించి ఆ కుంటకు సంబంచిన కాలువలను పూర్తిగా తీసి ఇంతకు మునుపు ఎలా వెళ్తే వారిని ఆ విధంగా వెళ్లడానికి ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని తుమ్మకొండ గ్రామ ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు



# ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్‌తో సమావేశమైన శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు

**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్ :** పట్టణంలోని శ్రీకృష్ణ దేవాలయం నందు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్‌తో సమావేశమై ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు.

